# అందమైన అమ్మాయి బజార్నపోతుంటే వో చిలిపి కుర్రాడు వో పెదపని చేస్తే, ఆ అమ్మాయి అతి కోపంతో చాచి చెంపదెబ్బ వేసింది.

## ఆ దెబ్బకు పాపం ఆ చిలిపి కుర్రాడి లేత బుగ్గ ఎర్రబడిపోయింది. ఆ ఎర్రబడ్డ బుగ్గలా ఉన్నాడు సూర్యుడు ఆ సాయంత్రం వేళలో. మరి సూర్యుడు ఏ 'అప్సర' దగ్గర దెబ్బతిని వచ్చాడో తెలియదు.

ఆ దెబ్బ తిని వచ్చిన సూర్యుని కాంతిలో విటమిన్లు ఉంటాయట. అందుకని అక్కడ అందరూ గుడ్డలు విప్పదీసుకొని, చిన్న చిన్న డ్రాయర్లు కట్టుకొని సూర్యునికి ఎదురుగా పడుకొన్నారు. ఆడవాళ్ళు వో చిన్న కట్ డ్రాయరూ - పైన వో పీలికలాంటి బ్రాసరీలతో రకరకాల భంగిమలతో వాత్స్యాయనుడికి కూడా తెలియనటువంటి పోజులతో "బ్యూటీ బీచ్ క్లినిక్"లో పడుకొని వున్నారు.

*కొంతమంది తమ శరీరాలకు ఏవేవో ద్రవపదార్థాలు పట్టించుకొంటున్నారు. మరికొంతమంది అమ్మాయిలతో సర్దాగా కబుర్లు చెప్తున్నారు.*

## నవలిక

# పగుళ్ళు

## 'ప్రసాదెర'

ఇది యిలా వుండగా అందరికీ దూరంగా- ఉలిపి కట్టెల్లా నల్గురు మగవాళ్ళు ఎర్రని డ్రాయర్లతో. వంటికి నూనెతో- ఇసకమీద పడుకొని తమ తలలు అందమైన అమ్మాయిల వడుల్లో పెట్టుకుని తమ చేతులు ఆ సన్నటి నడుముల చుట్టూ బిగించి- చిన్నసైజు శృంగారం జరుపుతున్నారు.

అది ఖరీదైన బీచి: ఆ బీచిలో ఎండకు డబ్బు చెల్లించాలి. ఆ ఇసకలో పడుకున్నందుకూ డబ్బు చెల్లించాలి. ఇంకా డబ్బులుంటే అందమైన అమ్మాయిల చేతులతో నూనెలు రాయించుకున్నందుకూ డబ్బు చెల్లించాలి. వాళ్ళ ఒడుల్లో తలలు పెట్టుకున్నందుకూ, వాళ్ళ నడుములు నిమిరినందుకూ, వాళ్ళ పీలికల్లాంటి బ్రాసరీలు ఊడదీసినందులకూ—వాళ్ళ కట్ డ్రాయర్లు విప్పదీసినందుకూ కూడా డబ్బు స్పెషల్‌గా, ఎక్కువగా చెల్లించవలసి ఉంటుంది.

అక్కడ దొరికేది విటమిన్ల ఎండ: అక్కడ ఆరోగ్యం దొరుకుతుంది: ఎక్కడ ఆరోగ్యముంటుందో అక్కడే కదా మహా భాగ్యం! అందుకే అక్కడ మహా భాగ్యమున్నది. మహా భాగ్యవంతులున్నారు. ధనవంతులు. లక్షాధికారులు. లక్ష తక్కువ వున్న కోటీశ్వరులు, డబ్బు ఎలా ఖర్చుపెట్టాలో తెలియనివారూ—డబ్బుకు విలువ ఉంటుందని తెలియనివారూ—సర్దాగా—హాయిగా-ఆనందంగా-జీవితమంటే ఖుషీగా గడపాలనే దృక్పథం కలవారూ ఉంటారు. అమ్మాయిలూ-అబ్బాయిలూ, పెద్దలూ, పెద్దపెద్దవారూ, పెళ్ళయినవారూ, పెళ్ళికానివారూ, పెళ్ళాలున్నవారూ, పెళ్ళాలులేనివారూ. మొగుళ్ళు వున్నవారూ, మొగుళ్ళు లేనివారూ, ఉండీ లేనివారూ. ఇలా రకరకాలవారు వస్తారక్కడికి.

వాళ్ళు ఎండను కొనుక్కుంటారు. వంటికి నూనె వ్రాసే అమ్మాయిలను కొనుక్కుంటారు. వళ్ళు పిసికేందుకూ, స్నానం చేయించేందుకూ ఎక్కువ డబ్బులిచ్చి అమ్మాయిలను కొనుక్కుంటారు.

"ఏ అమ్మాయికి ఎంత ధరో వాళ్ళకు తెలుసు. అమ్మాయిల రకరకాల ధరలు వాళ్ళకు తెలుసు. అమ్మాయి ఎప్పుడు ప్రక్కనుంటే అప్పుడే వారికి రాత్రి. రాత్రి కోసం ఆగరు. రాత్రే ఎందుకు

ఒక ప్రసిద్ధ తెలుగు కార్టూనిస్ట్ వ్రాసిన సంచలనాత్మక నవలిక

గావాలీ? రాత్రే ఎందుకు చేయాలీ? బ్లడీ! రాత్రి అంటారు వాళ్ళు.

ఎర్రని డ్రాయర్ల నల్గురు మొగవారూ- అందమైన సన్నని నాల్గు నడుములతో ఆడుకుంటున్నారుకదా!

"ఇవేళ ప్రోగ్రాం!" అడిగాడు రాజు. అడుగుతూ తన తలను ఆమె బొడ్డువైపు త్రిప్పి ఆ బొడ్డుపైన ముద్దుపెట్టుకున్నాడు.

అదే ఘనకార్యమైనట్లు అంతా "శభాష్ శభాష్!" అంటుండగా "నువ్వు చెప్పరా శంకూ!" అన్నాడు చౌదరి.

శంకు తన దగరున్న పిల్ల తల వెంట్రుకలతో ఆడుకొంటూ "ఇవ్వేళ మన ఫ్రెండ్సంతా కలసి "మూన్ పిక్నిక్" పెట్టుకున్నాం కదా? గుర్తు లేదా ఎవ్వరికీ? బ్లడీ ఫెలోస్! అమ్మాయిలు ప్రక్కనుంటే చాలు ప్రపంచం తెలియదు....." అంటూ కాస్సేపు నవ్వుతూ, కాస్సేపు సీరియస్‌గా ఆ నాల్గు ముక్కలు చెప్పేసి- ఆనక తిరిగి ఆ అమ్మాయి నడుం దగ్గరకు చేతులు దించాడు. ఆమె నల్లని నడుం పాము తోలులా మెరుస్తూంది.

"సారీ! గురూ" అంటూ మిగతా ముగ్గురూ తమ సొమ్ములైన అమ్మాయిలను చుంబించారు.

ఆ అమ్మాయిలు సుతారంగా పెదవుల అంటును వాళ్ళ భుజాలకు రుద్ది, సర్దాగా నవ్వుతూ "మరి మనం ఎన్నిగంటలకు బయలుదేరేది?" అని అడిగారు.

చౌదరి తన అమ్మాయి బుగ్గను గిల్లి "ఇక్కడ ఎయిట్‌కు బయలుదేరుతాం. నా చావర్లెట్, రాజు చావర్లెట్, శంకు ఫియట్, జీవి ఎంబాసిడర్‌తో కారుకు రెండేసి జంటల చొప్పున 'మూన్ ప్లేస్'కు పోవటం. అక్కడ ఆనందం-ఆహ్లాదం-మజా!" అంటూ ఊహల పల్లకీ నెక్కాడు.

ఆ పల్లకీని ఎత్తుతూ మిగతావారు ఊహాగానానికి బోయీలయ్యారు. అలా ఏవేవో మాట్లాడుకొన్నారు. పార్టీలో జరగవలసిన కార్యక్రమమంతా నిర్ణయించుకొన్నారు. ఏమేమి తీసుకుపోవాలి, ఏమేమి చేయాలో సిద్ధమయింది.

అంతలో!

సూర్యుడ్ని ఎవరో లాగేసుకొన్నారు.

ఎండలో విటమిన్లు లోపించాయి.

ఎనిమిదిమందీ కాసేపు ఈతకొట్టారు. అంతా వొకరిమీద వొకరు నీళ్ళు జల్లుకొన్నారు. వొకరి వీపు వొకరు రుద్దుకొన్నారు. అంతా మ్యూచువల్ అండర్‌స్టాండింగ్!

సముద్రంలో ఉప్పు వుంటుంది. మరి ఉప్పు విటమిన్లు తిన్న శరీరానికి ఎక్కువౌతుందికదా?

అందుకే తిరిగి "స్విమ్మింగ్‌పూల్" లోకి దూకారు ఎనిమిదిమందీ. వాళ్ళు నాల్గు ఆడచేపలూ, నాల్గు మొగచేపలూ అయినారు.

ఆ చేపలు హాయిగా ఈదులాడుకున్నాయి. రకరకాలుగా గెంతుతున్నాయి. కాసేపు దగ్గరకు వస్తున్నాయి. కాసేపు ఏవేవో ఊసులు చెప్పుకొంటున్నాయి.

'యూత్ క్లబ్' దగ్గరకు వచ్చేస్తే- అంతా అక్కడ రెడీగా వుంటారు. మనం బయలుదేరి పోవచ్చు.... డ్రస్సు కండి...." అని అన్నాడు.

అమ్మాయిలు చిన్న బ్రాసరీ, కట్ డ్రాయర్ విడిచారో- వుంచారోకానీ ఇప్పుడు చీరా జాకెట్లతో ముస్తాబయి వచ్చారు.

"అరె వీళ్ళు రెడీ అయ్యారురా" అంటూ రాజు డ్రెస్సింగ్ రూంలోకి పరిగెట్టాడు.



మరికాసేపు గాఢాలింగనం చేసుకొంటున్నాయి.

మరీ ఎంతసేపని ఈదులాడుతాయి ఏ చేపలయినా-అందుకే వడ్డుకొచ్చాయి.... తిరిగి మనుషు లయ్యారు.

అంతలో చంద్రుడొస్తున్నాడు. వాడు వెలుగును వెంటపెట్టుకొని పరిగెత్తుకొస్తున్నాడు-దేశంలో కరంటు లేనట్లు - తనే వెలుగు నిస్తున్నట్లు.

శంకు తొందర పెట్టాడు. "వొరేయ్! మీరంతా త్వరగా తయారుకండి. వీళ్ళని డ్రాప్ చేసేసి, మనం ఇళ్ళకు వెళ్ళి త్వరగా తయారయి ఎనిమిది అయ్యేసరికి

రాజు వెంట చౌదరి తన వాటా పిల్లను లాక్కెళ్ళాడు మరో డ్రస్సింగ్ రూంలోకి. పాపం! చౌదరికి పంట్లాం గుండీలూ, చొక్కా గుండీలూ పెట్టుకోవటం రాదు కాబోలు! సహాయానికై ఆ పిల్లను తీసుకుపోయాడు.

శంకు మొహమాటం లేకుండా అక్కడే డ్రస్సు చేసేసుకొన్నాడు. మగవాడు.... అతనికి సిగ్గేమిటి?

జీవి ఇంకా ఈ జీవితానికి పూర్తిగా అలవాటు పడలేదు. అందుకే కాస్త తటపటాయిస్తున్నాడు. రాజు-రాజుపిల్లా తిరిగి వచ్చిన తర్వాత డ్రస్సు రూం లో కి

వెళ్ళాడు తన దుస్తులు తీసుకొని.

మిగతా ముగ్గురమ్మాయిలూ 'జోకులు' కట్ చేసుకొంటున్నారు. వారిలో రాజూ-రాజుపిల్లా పాళ్ళొని మిగతా వారిమీద జోకులు కట్ చేస్తున్నారు.

అక్కడున్నది ఆనందం!

అక్కడున్నది సౌఖ్యం!

అదీ జీవితం!!!

గుడిసెల్లో-ఎండిపోయిన రొమ్ముల్లో-బక్కచిక్కిన శరీరాల్లో-దుర్గంధ భూయిష్టమైన పరిసరాల్లో-మధ్యతరగతి కుటుంబీకుల ఆశల్లో-కన్పించని ఆనందం-సౌఖ్యం అక్కడున్నది.

వాళ్ళవి విలాస జీవితాలు.

వాళ్ళు విలాస పురుషులు.

వాళ్ళు దేన్నైనా కొనుక్కునే సమర్థులు!

అంధరూ డ్రస్సయ్యారు. చౌదరి చెవర్లెట్ లో అతనూ-అతని దోస్తు. రాజు చెవర్లెట్ లో రాజూ - రాజు దోస్తు. శంకు ఫియట్ లో శంకూ - శంకు దోస్తూ, జీవి అంబాసిడర్ లో జీవి-జీవి దోస్తూ ఎక్కేసి తుర్రుమన్నారు, ఇంజన్లు బర్రుమన్నాయి.

చంద్రుడు మరింత వెల్గును వెంట పెట్టుకొని వస్తున్నాడు ఉద్ధరించడానికి.

## 2

"ఇప్పుడేగా ఏనుంచి వచ్చింది. మర్లా ఎక్కడికి అడిగింది సుమిత్ర చౌదరిని.

చౌదరి విసుగ్గా భార్యవైపు చూశాడు.


సుమిత్ర చేపలకు నీళ్ళు లేకుండా తుడిచేసి "అది కాదండీ! ప్రొద్దునసంగా పోతారు. తిరిగి ఏ అర్ధరాత్రో వస్తారు. అల్లాంటిది ఈరోజు ఏడుగంటలకే వచ్చారు కదా అని సంతోషిస్తుంటే — తిరిగి వెళ్ళిపోతుంటే నాకు ఎలా ఉంటుంది" అని ప్రశ్నించింది.

చౌదరి నవ్వి "నాకు తెలుసు సుమీ నీ బాధ-కానీ చూడు ఈ లోకంలో డబ్బుకే ప్రాధాన్యత. అది లేనినాడు నిన్నూ. నన్నూ ఎవ్వరూ-కనీసం మన పాకీది కూడ లెక్కలేనట్లు చూస్తారు. అందుకే దీపముండగానే ఇల్లు చక్కబెట్టుకోవాలి డార్లింగ్!" అన్నాడు.

సుమిత్ర నవ్వి "కబుర్లు చెప్తారు. తిరిగి ఎన్నింటికి రాక?" అని అడిగింది.

చౌదరి తమాషాగా బుజాలు ఎగరవేసి-"ఏమో! ఎంతవుతుందో — నీవు నా కోసం వెయిట్ చేయకు - హాయిగా భోంచేసి పడుకో...." అన్నాడు.

"మీరు లేందే నాకు నిద్ర పడ్తుందా! అంది క్రీగంటిగా చూస్తూ.



"మొగవాడన్న తర్వాత లక్ష వస్తుంటాయి. ప్రతిదీ ఆడదానికి చెప్తూ పోతే అడుక్కు తినాల్సిందే!" అని కోపంగా అన్నాడు.

సుమిత్ర కళ్ళల్లో నీళ్ళు ఊరాయి. ఆ నీళ్ళల్లో ఆమె కళ్ళు చేపల్లా ఈదులాడసాగాయి.

ఆ కన్నీళ్ళను చూసి చౌదరి గొంతు తగ్గిస్తూ "అదికాదు సుమీ! ఇవ్వాళ నేను అర్జంటుగా ఒక వ్యక్తిని కలుసుకోవాలి. అతనివలన మనకు కొన్ని పనులు కావలసి వున్నాయి. ఎప్పుడూ ఇంట్లో కూర్చుంటే సగటు జీవిలా బ్రతకాలి మనం!" అన్నాడు.

చౌదరి సుమిత్రను దగ్గరకు లాక్కొని గుండెలకు హత్తుకుని - "తెల్లవారేసరికి నీ పక్కలో వుంటాను సరేనా" అన్నాడు.

పిచ్చి సుమిత్ర దానికే సంబరపడిపోయి "మరి ఎక్కువ త్రాగవు కదూ" అంది.

హైక్లాసు ఫ్యామిలీల్లో ఆడవాళ్ళకు తమ భర్త అలవాట్లన్నీ తెలుస్తాయి. కానీ ఏం చేయలేరు. ఏమన్నా చేస్తే డబ్బు సంపాదించటం ఎట్లా? అవ్వా కావాలి బువ్వా కావాలి అంటే ఎలా? అందుకే వున్నంతలో ఎడ్జస్టమెంట్స్. భర్త రకరకాలుగా తిరుగుబోతయినా సరే ఏమనుకోరు. ఎవ

రెవరికో తన భర్త రూంలు బుక్‌చేసి స్త్రీలను పంపుతున్నాసరే అది వ్యాపారమే కానీ మరేంకాదు. అందుకే నేటి స్త్రీ చాలా ముందున్నది. వుంటున్నది.

"నాకు తెలియదా సుమీ! నేను బ్రతుకు తున్నది ఎవరి కోసం! నీ కోసం...." అనేసి మరో గాఢమైన ముద్దు పెట్టేసి- బయటకు పోతూ మరో రెండు ముద్దులు గాలిలోకి విసిరేసి తన చెవర్లెట్ స్టార్ట్‌చేసి వెళ్ళిపోయాడు.

పాపం! సుమీ! మూడు ముద్దుల్లో ఒక ముద్దు అనుభవించి, రెండు ముద్దులుగాలిలో ఎగురుతూంటె పరిగెట్టి పట్టుకొని తన పెదాల దగ్గర వుంచుకొని వాటితో తెల్ల వార్లూ కాలం గడపవచ్చుతే అని అనుకుంటూ కాసేపు సిగ్గుపడ్తూ - మరి కాసేపు ఆవేదన చెందుతూ. కాసేపు వచ్చే ఏడుపును అణిచేసుకొంటూ - ఇంకాసేపు వెచ్చని కోర్కెలకు ఆయాసపడ్తూ- నానా అవస్థలతో- తెలుగు సినిమాలా ఆ రాత్రి పడుకో నిశ్చయించింది.

కాలం సాగుతూంది. గడియారం టిక్ టిక్ మంటూంది.

## 3

అది శంకు యిల్లు. అది అధునాతన మైన బంగళా!

"రంగయ్యా! అమ్మగారేరీ?" శంకు అరుస్తూ లోపలకి వచ్చి అడిగాడు.

"ఇంకా క్లబ్బునుంచి రాలేదండీ..మర్చి పోయా బాబూ, ఇందాక అమ్మగారు ఫోను చేశారండీ, మీరు ఇంటికి వచ్చాక కాదండి- వచ్చేస్తే ఫోంచేసెయ్యమన్నారండీ. వారు ఆలస్యంగా వస్తారటండీ!" అని చెప్పాడు

## బంగారు గుడ్డు

రోజుకు ఒకే ఆలోచన వస్తుంటే
ఓపిక పట్టలేక
ఓ నాడు
బుర్ర బద్దలు కొట్టుకున్నా.
ఏ ందీ?
అంతా మృణ్మయం.

—ప్రసాద్ ఎమ్వీవీఎస్.

వాడు చేతులూ, కాళ్ళూ, మూతీ, నోరూ త్రిప్పుతూ.

శంకుకు వళ్ళు మండింది.


మండిన మంటమీద ఏదైనా వేయించి పెట్టుకోవటానికి అతని భార్య దగ్గరలేదు. ఆ మంట ఎక్కువైంది - మంటకు పెట్రోలు పోసినట్లుగా, రంగయ్య మీద విరుచుకు పడ్డాడు.

"ఎన్ని గంటలకు వెళ్ళిందీ?" ఎగిరాడు కోపంగా.

"మూడింటికే పోయారండీ.... ఇవాళ అంతర్జాతీయ సీలమీద ఏదో కొడ్తారటండీ.." వాడు వినయంగా జవాబిచ్చాడు.

"కొట్టేదేమిటిరా నీ బొంద...." శంకు విసుగు.

"అదేనండి.... అమ్మగారు సీచ్ కొట్టేత్తారండీ....తొరలో ఎదో ..ంగు ఉందంట గదటండీ....మినిసోరు వస్తారటండీ....ఇది వాళ్ళ సంవత్సరం.... గదటండీ...." అన్నాడు రంగయ్య.




శంకు బుర్ర మండసాగింది.... కళ్ళు జ్యోతుల్లా వున్నాయి.

ఈ జ్యోతితో వచ్చిన చిక్కే ఇది. తనే ఆరు లక్షల కట్నం, కొద్ది ఎక్కువ ఎకరాలు తెచ్చిందని మిడిసిపాటు. వాళ్ళ నాన్న ఓ మినిస్టర్. ఆయన సీలింగ్ గొడవకు తట్టుకోలేక తలా ఒక కూతురికి, కొడుకులకూ ఆస్తంతా పంచిపెట్టేసి- హాయిగా నీతులు చెప్తున్నాడు. ఆ సీలింగే లేకపోయినట్లయితే దీని మొఖానికి ఎకరం కూడా యిచ్చేవాడుకాదు. అయినా దీనికి నేనంటే లెఖ్ఖలేదు. స్త్రీకి స్వేచ్ఛ కావాలట స్వేచ్ఛ. పురుషుడు ఎలాగైతే సంపూర్ణ స్వేచ్ఛా స్వాతంత్ర్యాలతో వుంటున్నాడో అలా వుండాలిట. దాని కోసమే తన జీవితం ధారపోస్తుందట.

శంకు ఇంకేం ఆలోచించ దలచలేదు.

ఇంతలో రంగయ్య "అయ్యా మరి ప్రతి సంవత్సరం ప్రభవ. విభవ అనే పేర్లుంటాయి గందా. ఇకనుంచి ఈ సంవత్సరాలకి ఆడోళ్ళ పేరెడ్తారాండీ" అని అడిగాడు.

శంకుకు నవ్వొచ్చింది. అయినా నవ్వక సీరియస్‌గా "సరే ఏవో వొకటి ఏడుస్తారె. నువ్వేడువ్"అనేసి తన రూంలోకి వెళ్లాడు.

ఎవరేడుస్తారో రంగయ్య ఆలోచిస్తున్నాడు.

ప్రభుత్వమా-అయ్యగారా-అమ్మగారా-తనా-ప్రపంచమా?

శంకు డ్రస్సు చేసుకొని, బయలుదేరుతూ- "అమ్మగారు కారు పంపమన్నారా?" అని అడిగాడు,

"అవును బాబయ్యా-కారుకు ఇంకో మారు ఫోన్ చేత్తామన్నారండీ!" అన్నాడు రంగయ్య.

"రాస్కెల్! దీంతో ప్రతిదీ చిక్కే! అదేమంటే స్త్రీని అంటుంది. ప్రపంచమంటుంది. అంతర్జాతీయమంటుంది. రామలక్ష్మి అంటుంది.

గబగబా పోయి ఫోన్ ఎత్తాడు. మహిళా మండలికి ఫోన్ చేశాడు. మధ్యాహ్నం మూడు నుంచి ఆరుదాకా "కోడిని ప్రాణంతో వండితే బావుంటుందా? లేక గొంతుకోసి వండితే బావుంటుందా?" అనే చర్చలో పాల్గొని- బుర్రలు వేడెక్కి- అంతా సినిమాకి పోయారట అని చెప్పింది అవతల ఆడగొంతు,

"ఏ సినిమా" అడిగాడు విసుగ్గా.

"ఐ లవ్ పారిస్"అవతల సమాధానం.

"టాకీస్?"

"మీగజ్!"

తిరిగి మీరజ్‌కు ఫోన్ చేశాడు. హాల్ ప్రొప్రయిటర్ ఫోన్ ఎత్తాడు. అతనికి శంకు తెలుసు. "అమ్మగార్ని పిలవమంటారా సార్!" అన్నాడు.

"పిలవండి" అన్నాడు శంకు.

గేట్‌బాయ్ వచ్చి జ్యోతిని పిల్చాడు మర్యాద పుట్టిపడే కంఠంతో.

ప్రెసిడెంట్ జ్యోతి విసుక్కుంది. జ్యోతి ప్రక్కనున్న సెక్రట్రీ.వైస్‌ప్రెసిడెంటూ చికాగ్గా "ఎవరూ పిల్చేదీ...."అని అడిగారు.

"అయ్యగారు...."

"అమ్మగారు సినిమా చూస్తున్నారు బిజీలో వున్నారు ఎందుకో కనుక్కోనిరా" అన్నది వి. పి.

ప్రశంసాపూర్వకంగా వి. పి. వైపు చూసి సినిమా చూడసాగింది పి. జ్యోతి (పి. ఇంటిపేరు కాదు.)

అప్పుడే హీరో నటి గుడ్డలన్నీ విప్పేసి, తెరపై పరుపు నడిచి వస్తూంది.

ఇంత సీను మిస్సు అయ్యేదాన్ని కదా-బ్లడీఫోన్ రిసీవ్‌కు పోతే అనుకుని భర్త మీద కోపంతో పళ్ళు కొరుక్కుంది జ్యోతి.

మళ్ళా వచ్చాడు బాయ్! వెనక ప్రేక్షకుల్లో అలజడి, ఎక్కడ ఆ అపూర్వమైన సినిమా మిస్సౌతామోనని తలలు అటు,ఇటు తిప్పుతూ-ప్రతి సీను గుచ్చి గుచ్చి చూస్తున్నారు.


బాయ్ గేటువాకా వచ్చి, కోపదృష్టులు వేసేవాడిలా సిగ్గుపడుతూ, వంగుని వంగుని వచ్చి "అమ్మగారూ! అయ్యగారికి కారు కావాలట. అర్జంటుగా పనిమీద వెళ్తున్నారట మిమ్మల్ని టాక్సీలో రమ్మన మన్నారు...." అనేసి తిరిగి వంగుని వంగుని-వెనక ప్రేక్షకుల తిట్లు తినకుండా రక్షింపబడి— బయటపడ్డాడు.

జ్యోతికి మళ్ళా కోపం వచ్చింది. కానీ హీరో మినీటవల్ కట్టుకొని రావటం చూసి టవల్ విప్పేయ్యడు కదా కొంపదీసి....అనుకొంటూ క్యూరియాసిటీగా పిక్చర్ చూడసాగింది ఏం చేస్తాడో అని.

వి. పి. సెక్రట్రీలూ సినిమా చూడసాగారు.

వాళ్ళిప్పుడు కోడిని గురించిగానీ, మహిళా సంవత్సరం గురించిగానీ, భర్తను గురించిగానీ, ఇంటిని గురించిగానీ, తల్లితండ్రులగురించిగానీ, తాము స్త్రీలము అని గురించిగానీ ఆలోచించటంలేదు. వాళ్ళు నీతిలేని ఆ సినిమాను ఆసక్తిగా సర్వం మరిచి చూడసాగారు.

ఆ హీరో టవల్‌ను వదిలే....




## 4

రాజు బయటనుంచి హారన్ ప్రోగించాడు తన షెవర్లెట్‌నుంచి. ఒక నౌకరు వచ్చి గబగబా వినయంగా తలుపులుతీసి వంగి నుంచున్నాడు.

రాజు కారులోంచి దిగి, ఈల వేస్తూ కొంటూ హాలులోకి అడుగుపెట్టాడు.

ఎదురుగ్గా డాంబే డ్రైయింగ్ హాలులో అమర్చబడిన అమ్మాయిలా ముస్తాబై ఎదురు వచ్చింది ప్రాణంగా అతని భార్య డింపుల్.

"హలో! డింపూ" అంటూ వచ్చి డింపును కౌగలించుకున్నాడు. డింపు అతన్ని గట్టిగా అంటుకుపోయి ఇలాగేనా? రిషిని డింపు అతుక్కుపోయింది.... అని "బాబీ"సినిమానుగుర్తుకుతెచ్చుకోసాగింది.

రాజు డింపుల్‌ను ఎత్తుకొని అలా మేడమీదకు తీసుకుపోయాడు. అలా ఏ సినిమాలో హీరో హీరోయిన్ని ఎత్తుకుపోయాడో గుర్తుకు తెచ్చుకొంటున్నది డింపుల్.

రాజుకు కాస్త ఆయాస మొచ్చింది. అయినా వెంటనే ఫ్రిజ్‌లోని యాపిల్ జ్యూస్ సగం త్రాగి సగం డింపుల్ కిచ్చాడు.

డింపుల్ అందులో సగం త్రాగి తిరిగి సగం రాజు కిచ్చింది. రాజు అది మహాప్రసాదంగా స్వీకరించాడు.

వాళ్ళది అన్యోన్యమైన దాంపత్యం!

"డింపూ ఇవ్వాళ ఓ ప్రోగ్రాం తగిలింది. నువ్వేమనుకోనంటె...."నసిగాడు.

డింపూ మొఖం చిన్నబోయింది. తను అల్లారుముద్దుగా పెరిగింది. పెద్ద లక్షాధికారి అని ఈయన కిచ్చి పెళ్ళి చేశారు. మమ్మీ డాడీ. ఈయనేమో ఎప్పుడూ పన్లు....పన్లు....

చిన్నబోయిన డింపు మొఖం వాడిన యాపిల్ కాయవలె వున్నది.

డింపూను దగ్గరకు లాక్కొని "డియర్ డింపూ! ఈ వొక్కరోజుకి - ప్లీజ్! పెళ్ళయి ఆర్నెల్లయినా - ఇలా ప్రతిసారీ ప్రోగ్రాములుండడం నాకూ బోరుగానే వున్నది. ఈ వొక్కసారికి క్షమించేసెయ్!" అని బతిమిలాడాడు.

అతని హృదయంలో గువ్వలా దాక్కొని చిలకలా పలుకుతూ "మరి....మరి .... పెందరాళే వచ్చేస్తారు కదూ...." అని అంది.

రాజు అనుమానంలో పడ్డాడు. ప్రోగ్రామ్ పెద్దది.ఎంతవుతుందో తెలియదు. డింపుకు

## నీటి సూర్యుడు

ఎర్రగా

గుండ్రంగా
తిరుగుతున్నాడు సూర్యుడు
నేను చేత్తో
నీళ్ళ బాల్చీని కదిపితే
పాపం! నీటిలో సూర్యుడు
వణుకుతున్నాడు

- యం. అరుణ్‌కుమార్



"నిలిచె నెచ్చెలి రాకకై నిర్నిమేష నేత్రముల స్నానసుందరి నీటిదరిని"

—ఫొటో : విజయా ఉదయభాస్కర్, తిరుచినాపల్లి

కరెక్టుగా చెప్పిన టైముకు రావాలి లేకపోతే ప్రాణాలు తోడేస్తుంది. మరి ఇప్పుడెలా,

అందుకే అనునయం కావాలి.

గడ్డం పట్టుకొన్నాడు. పుట్టుమచ్చ వున్నది గడ్డంపైన. ఆ మచ్చను నాలికతో తడిచేసి ముద్దు పెట్టి "గడ్డంమీద పుట్టుమచ్చ వుంటె లక్షలు ఉంటాయట. ఎంత నిజమో చూశావా? నీ ఎకౌంట్‌లోనే వున్నాయిగా పది లక్షలు" అన్నాడు.

ఆడదానికి పరవశం వరం. ఆ వరాన్ని అప్పుడు అరువు తెచ్చుకొంది డింపుల్.

పరవశించి "రాజూ! నువ్వు లేందే బ్రతకలేను. ప్లీజ్! ఈ రోజు నీకోసం స్పెషల్ చేయించాను...." అంది.

"వాట్ స్పెషల్?" అడిగాడు జుట్టు నిమురుతూ.

"కట్‌లెట్స్!" అంది.

"ప్లీజ్! డార్లింగ్ — ఈరోజు పార్టీ ఉంది కదా. ఇక్కడ ఇవన్నితిని అక్కడ తినకపోతే వాళ్ళు ఏమన్నా అనుకొంటారు." అన్నాడు రాజు.

డింపు మాట్లాడలేదు.

"కోపమా?" అడిగాడు.

"లేదు తాపం!" అని నవ్వింది.

ఆడదానికి అదొక్కటే చేతవు. ఏడ్వ లేక నవ్విన నవ్వు అది.

డింపు అందంగా వుండదు. కానీ అందంగా ఉండేటట్లు ప్రతి గంట కొక డ్రస్సు మార్చి అందం కోసం నానా అవస్థలూ పడుతుంటుంది.

డింపు అసలు పేరు డింపు కాదు, అనూరాధ. "బాబీ" సినిమా చూసిన తర్వాత ఎవరో అన్నారట. అనూరాధ కారులో పోతుంటే "డింపుల్‌లా వుంది కదూ!" అని. ఆ రోజునుంచే డింపుల్ ఐపోయింది. ఆ పేరు పెట్టిన ఆసామి వాళ్ళ నాన్న మటుకు కాదు.

"అది కాదు డింపూ! నన్నర్థం చేసుకో. రోజూ ఐదింటికల్లా వచ్చి పెళ్ళాం ఎదురుగా కూర్చునే సామాన్యపు ఉద్యోగం కాదు నాది. నేను ఎన్నో పనులు చేయవలసి వుంటుంది. కాబట్టి నీవూ నా కోసం ఎదురుచూస్తూ నీ ఆరోగ్యం పాడుచేసుకోవద్దు...." అని హెచ్చరించాడు ప్రేమగా.

డింపు కళ్ళు వానలు కురిసేటట్టున్నాయి. అయినా డింపు దేవతై వానలు కురవకుండా చేసింది.

"మరి ఇలా ఎండనక, వాన అనకా మీరు తిరుగుతూంటే మీ ఆరోగ్యం?" ఎదురు అడిగింది డింపు.

దానికి రాజు నవ్వి "ఆరోగ్యం చూసుకొంటే డబ్బు ఎలా వస్తుంది డార్లింగ్. మనకు డబ్బు ఉండవచ్చు. కానీ ఇంకా సంపాదించాలి. అప్పుడే మనకు సంఘంలో గౌరవం...." అన్నాడు.

డింపూవాళ్ళ నాన్న సరిగ్గా ఇదే అనేవాడు. అందుకే ఆయన లక్షలు లక్షలు కూడబెట్టి చివరకు అర్థాంతరంగా గుండె ఆగి చచ్చిపోయాడు. గుండెలు తీసి గుండెలు పెట్టే ఏ డాక్టర్లూ, ఆయన కూడబెట్టిన లక్షల్లో ఏ లక్షా ఆయన్ని బ్రతికించలేక పోయాయి. డింపు మౌనంగా చూస్తుండి పోయింది.

ఇంకా డింపుతో పెట్టుకుంటే సమయం మించిపోతుందని, గబగబా డ్రస్సు చేసుకొని "వస్తాను మరి" అంటూ ఆమె వెనక పూర్తిగా నగ్నంగా వున్న వీపుమీద వంగి ముద్దు పెటుకొని బయటకు వెళ్ళిపోయాడు రాజు.

డింపు మౌనంగా అటే చూడ సాగింది.

నౌకరు పరిగెట్టాడు.

వంగి దోరు తీశాడు.



రాజు కూర్చున్నాడు. డోమమూసి ఎటి న్షన్‌లో చేతులు కట్టుకొని నిలబడ్డాడు ఓ తెల్ల పంచుకొని నౌకరు యూనిఫాంలో.

కారు బయలుదేరింది.

సెల్యూట్ చేశాడు నౌకరు.

కారుకో?

కారులోని మనిషికో?

ఎవరికి తెలుసు.

అడిగితే తెలియదు.

తెలియదు.

అడిగినకే తెలియదు.

## 5

జీవి! అంబాసిడర్ ఇంటికి రాగానే తండ్రి ఎదురొచ్చాడు. జీవి వస్తేకాని తండ్రి భోంచేయడు. ఆ ఇంట్లో ఆ ఆచారం అది. అందరూ సర్దాగా డైనింగ్ టేబుల్ మీద అన్నీ అమర్చుకొని, అందరూ కూర్చుని కబుర్లు చెప్పుకుంటూ భోంచేయటం.

జీవి ఉదయమే చెప్పాడు పెళ్ళానికి. రాత్రి తాను భోజనం చేయననీ-తనకు పార్టీ వుందనీ.

ఏం పార్టో అని పెళ్ళాం అడగలేదు జీవిని.

మొదట్లో అడిగింది. ఒక రోజు మ్యారేజ్ డిన్నర్. మరో రోజు బర్త్‌డే పార్టీ. ఇంకో రోజు ఆఫీసర్ వీడ్కోలు ఇలా ఇలా ఏవేవో చెప్పేవాడు.

కానీ ఒకరోజు అతను దగ్గరకు వచ్చి నప్పుడు త్రాగుడు వాసన వచ్చింది.

ఆ రోజు సినిమాల్లో-కథల్లో లాగా ఏడవ బోయింది ఆమె.

కాని ఆమె బి. ఎ. డిగ్రీ వెక్కిరించింది. సినిమాలో ఆత్మలా! నువ్వేడుస్తావా? సామాన్యురాల్లా! అని.

అందుకే ఆమె ఏడ్వలేదు.

ధీమాగా "త్రాగొచ్చారా?" అని మాత్రం అడిగింది.

అలా సూటిగా పెళ్ళాం అడిగేసరికి జీవిలోని జీవి కంగారుపడ్డాడు. అయినా తమాయించుకొని "ఏదో కంపెనీ కోసం-కాస్త...." అని నాన్చేశాడు.

"నాకు తెలుసు. ఈ రోజు కంపెనీ, మరో రోజు అలవాటు అవుతుందని...." అంది.

జీవికి పెళ్ళాం అలా అనేసరికి కోపం ముంచుకు వచ్చింది. "అయితే అయింది. ఏం చేస్తావ్?" అన్నాడు.

"నేనేం చేయను. అలవాటు మీకే హాని కలుగుతుంది" అంది.

"హాని నాకేగా నీకు కాదుగా" అన్నాడు వెటకారంగా.



"సింగారించుకొని వచ్చె చెలియ శ్రీరంగరాయునికై సింగారించుకొని వచ్చె "(శ్రీరంగం శిల్పం)

—చిత్రం : ఈశ్వర్, కాకినాడ

"హాని నాకా-మీకా అనే దశలో మీరున్నారంటే మీరెంత అందంగా సంసారం చేస్తున్నారో అర్థమవుతూంది. రేపు నేను బావిలోపడి చస్తాను. హాని ఎవరికి నాకా-మీకా?" అంది కోపంగా.


దాంతో తగ్గాడు జీవి.

ఆడవాళ్ళకు చదువు అనర్థమనుకొన్నాడు. చదువుకొన్న ఆడవాళ్ళు ఎంతైనా మాట్లాడతారనుకొన్నాడు. అది ఆత్మ హత్య చేసుకొంటే తన పరువేం కావాలి?

"సారీ!" అన్నాడు.

"సారీ! నాకు కాదు చెప్పవలసింది-మీ బుద్ధికి - ఆ సీసాలకి" అంది.

జీవి పెళ్ళాంతో మాట్లాడలేదు. అదే




అతని బలహీనత. పెళ్ళామంటే భయం కూడానూ. వాళ్ళ నాన్న డి.యస్.పి. మరి. ఆ పవర్సన్నీ, జీవిమీద చూపిస్తుంటుంది. ఆమె.

జీవి మీద నమ్మకంలేదు శాంత బి.ఎ.కు అసలు తనకి మొగాళ్ళమీదే నమ్మకం లేదు. వాళ్ళు చెప్పే దొకటి, చేసే దొకటి. ఏ కోటికి ఒక్కడో ఉంటాడు కరక్టయిన మొనగాడు. సాధారణంగా పెళ్ళాంతో "అబద్ధం" చెప్పని మగవాడుండడు ఈ లోకంలో. అయినా వాళ్ళను నమ్మే దెవరు?

జీవికి త్రాగుడే కాక, మరో అలవాటు కూడా వుందని శాంత నమ్మకం. ఎందుకంటే ఒకసారి డాక్టర్ తనను అడిగింది. "మీవారి కేమయినా వీడిస్ వున్నాయా- అని. దాంతో తనకు తల కొట్టేసినట్లయింది. తన ఆరోగ్యంలో కూడా అనేక మార్పు లొచ్చాయి. జీవిని అడిగితే నిజం చెప్పడు.

అబద్ధాల మనిషి జీవి- అని ఆమెకు తెలుసు!

ఇక అతన్ని అడిగి లాభం లేదనుకొని, అన్నిటికీ సహించడం మొదలుపెట్టింది. డాక్టర్ చెప్పింది "మీ ఆయన్ని మంచి ట్రీట్ మెంట్ తీసుకోమని-"

ఛీ.... ఛీ.... ఈ మగవాళ్ళకు బుద్ధులు ఎలా వుండవో- రొచ్చులో దొర్లి-ఇంటిని, వంటినీ గుల్లచేసుకోవటానికి.

అయినా తనేం చేస్తుంది! ఇదీ ఆమె భావన....

* * *

తండ్రి ఎదురొచ్చి "ఇవ్వేళ ఏదో ప్రోగ్రాం వుందటగా" అడిగాడు.

తండ్రి ముందూ తల ఎత్తుకోలేడు జీవి. ఎందుకంటే ఆయన తనకోసం ఆస్తిసంతా అమ్మేసి ఈ పెద్ద చదువు చెప్పించాడు. అందుకే అతనంటే భక్తి, గౌరవం, భయం.

"అవును నాన్నా! ఒక ముఖ్యమైన పార్టీ వున్నది. అందుకని నేను భోంచేయను. మీరంతా చేసెయ్యండి. అని తన రూంలోకి వెళ్ళాడు.

శాంత తలనొప్పితో పడుకొని వున్నది రూంలో.

రూం అంతా అమృతాంజనం వాసన వస్తూంది రేడియోలో 'సారిడిన్' ఎడ్వర్ టైజుమెంటు వినపడుతూంది. భర్తరావటం చూసి అటు వత్తిగిలి పడుకొంది శాంత.

"రాణీగారు పడుకున్నదేమిటీ? తల నొప్పా?" అన్నాడు. అంటూ రేడియోపీక నొక్కాడు. అది కీచుమంటూ ప్రాణం విడిచేసింది. అప్పుడు అది నిరోధ్ సగంలో ఉంది.

"రాజుగారు వచ్చి అలక తీర్చుస్తారని" అంది.

"ఎందుకు శాంతా! నేనంటే అంత కోపం!" అంటూ ప్రక్కలో కూర్చున్నాడు.

"కోపం కాదు నాథా! ప్రేమ. ఉదయం నుంచి పనితో చచ్చిపోతున్నాను. ఇంత చాకిరి నేనే చేయాలి. ఎవ్వరూ సహాయం చెయ్యరు. ఎట్లా చావాలి ఈ కొంపలో...." అంది విసురుగా. వ్యంగ్యంగా.

నిజమే! తల్లీ, తండ్రీ, ఇద్దరు తమ్ముళ్ళు, ఒక చెల్లెలు. వీళ్ళందరకూ శాంత ఒక్కతే అన్నీ అమర్చాలి. అన్నీ చూడాలి. ఎవరికివారు హీరోలు. హీరొయినూ. హీరో ఫాదర్, హీరో మదర్ అని అనుకుంటూ ఉంటారా ఇంటిలో.

శాంతకు నిజంగానే తలనొప్పిగా వున్నది, అయినా ఏంచేస్తుందీ! అసహాయురాలు.

శాంత మౌనంగా ఆలోచిస్తూంది. భర్తను చూద్దామా అంటే.... ఎప్పుడూ ఆర్జన.... ఆర్జన అంటాడు.

కారు కొన్నాడు. ఇల్లు కట్టాడు. తమ్ముళ్ళకు పెద్దపెద్ద చదువులు చదివిస్తున్నాడు. చెల్లెలు పెళ్ళికి డబ్బు కూడబెడ్తున్నాడు.


అతను చేసే ఉద్యోగానికి అంతడబ్బు ఎలా వస్తుందో తెలియదు, అయినా సహిస్తూంది. కానీ ఏదో ఒక రోజు పాపం పండుతుందని ఆమె భయం. అందులో ఆమె స్ట్రిక్టు అయిన డి.యస్.పి. కూతురు.

"ఓ పనిమనిషిని పెట్టుకోమంటే పెట్టుకోవు. ఇంతపనీ నీ వెందుకు చేయాలీ" అన్నాడు అనునయంగా జీవి.

ఆలోచనలకు స్వస్తిచెప్పింది శాంత.

జీవి అప్పుడప్పుడు పెళ్ళాంమీద ఇటువంటి ప్రేమలు బోలెడు చూపిస్తుంటాడు.

శాంత కన్నీళ్ళతో 'నా కర్మ!' అంది.





"చిన్ని చేతులు బుల్లి నోటికి తీయతాయము తినగనిచ్చెడు"

జీవి ఇక ఏమీ మాట్లాడలేకపోయాడు.
"సారీ! నిన్ను డిస్టర్బ్ చేసినట్లున్నాను. రెస్టు తీసుకో" అంటూ బాత్‌రూం వైపుకు పోతున్నాడు.

"రెస్టా! నా మొహానికా-" అంటూ శాంత డైనింగ్ టేబుల్ దగ్గరకు నడిచింది.

జీవి నిట్టూర్చాడు.

నిట్టూరుస్తూనే డ్రస్సు చేసుకున్నాడు. బయలుదేరాడు.

డైనింగ్ టేబుల్ దగ్గర తల్లి, తండ్రి, తమ్ముళ్ళు, చెల్లెలి మాటలు వినిపిస్తున్నాయి. శాంత మాటలు వినిపించటంలేదు.

శాంత భోజనం చేయటంలేదేమో!

తలనొప్పి అంటోంది కదా - ఒక్కపూట భోజనం చేయకపోతే ఏం పోయిందిలే....!

"లంఖణం పరమౌషధం!" అన్నారు.

కారును స్టార్టుచేసి, ఇంటి ఆలోచనలకు ఫుల్‌స్టాపు పెట్టేసి—గేరు వేశాడు జీవి.

## 6

"ఆఫీసు ఐదింటిదాకానే కదా. ఇప్పుడు ఏడయింది. ఇంతవరకూ ఏం చేస్తున్నావ్?" అడిగింది మధ్యతరగతి తల్లి.

"ఆవులు కాస్తున్నాను...." అంది కోపంగా సుశీల. గాడిదలంటే తన ప్రెస్టేజ్‌కు భంగం కలుగుతుందేమోనని.

ఆ తల్లి మాట్లాడక "ఏం ఉద్యోగాలో ఏమో! వేళకు పోరు, వేళకు రారు. అదేమంటే ఆఫీసు. ఆఫీసు. ఏం ఆఫీసులో ఏం వల్లకాడో" అని గొణుక్కొంది.

సుశీల సరాసరి తన రూంలోకి పోయింది.

తన బాస్! చౌదరి!

నిజంగా ఎంత విలాస పురుషుడు. డబ్బుల్ని అసలు లెక్కచేయడు. అమ్మ పావలా బెండకాయల్ని పన్నెండు పైసలకు గంటసేపు బేరమాడి బేరమాడి కొంటుంది.

ఛీ! తమవీ జీవితాలేనా?

తను కట్టేది ముతక చీరలు. తన ఈ శరీరంపై ఎంతటి ఖరీదైన చీరలు కట్టాలి. ఎంత హాయిగా దర్జాగా వుండాలి తను.

చౌదరి దయవలన "జీవితం"లో మజాలు తను రుచి చూడ గలుగుతూంది. చౌదరి కన్ను తనమీదే పడటం తన అదృష్టం. అదే సుగుణమీద పడ్డట్లయితే చెంప దెబ్బలు తినేవాడు. లేదా వుద్యోగం తీసేశేవాడు. అయినా సుగుణ లెఖ్ఖ చేసేది కాదు.

కానీ! తన దౌర్బల్యం కనిపెట్టాడు.

అందుకే వల వేశాడు. తను చిక్కుకుపోయింది. చేపలా కాదు జింకలా.

చౌదరితో ప్రతిరాత్రీ ఓ మధురమైన రంగు రంగుల కలే! చౌదరిలో ఆడవాళ్ళను రంజింపజేయటమనే "పెద్ద ఆర్టు" వున్నది. అందుకే తను అతనంటే పడి చస్తుంది.

ఈరోజు బీచ్‌లో ఎంత ఆనందం. హాయిగా తనూ. అతనూ, ఆ బీచ్‌లో. ఎండలో పడుకోవటం, నూనె మర్దనా అతనికి తను చేయటం, అతను తనకి చేయటం, సముద్రంలో స్నానం. స్విమ్మింగ్‌పూల్ ఈత....తిరిగి డ్రస్సింగ్ రూంలోకి తనని అతను లాక్కుపోవటం ఎంత హాయి.... ఎంత సుఖం.... ఆడదానికి ఇంతకంటె థ్రిల్! ఏం కావాలి?

ఈ సుఖం ఏ ఆడదానికి దొరుకుతుందీ ప్రపంచంలో ?

ఇవేళ రాత్రికి "మూన్ పార్టీ"అరేంజ్ చేశారు. మొత్తం ఎనిమిది మంది జంటలట! అక్కడ దొరుకుతుంది అనంతమైన ఆనందం!

చౌదరి, శంకు, రాజు, జీవి ఎంత సర్దాగా వుంటారు. వాళ్ళకు జీవితమంటే దిగులు లేదు—భయంలేదు—చింతలేదు. ఎప్పుడూ నవ్వుతూ వుంటారు. నవ్విస్తూ వుంటారు.

అందుకే తాము అదృష్టవంతులం అనుకొంటారు. తనూ, మేరీ, నసీ, చంద్ర!

మేరీ అంటే పడిచస్తాడు శంకు. నసీ అంటే ఇష్టం రాజుకు. చంద్ర అంటే ప్రాణం జీవికి. తనంటే చౌదరికి తగని ప్రేమ.

వాళ్ళు పురుషులు, పూర్తి పురుషులు—తాము స్త్రీలు - అందమంటె - ఆనందమంటె-సౌఖ్యమంటె - సుఖమంటె -తమ దగ్గరే తెలుసుకోవాలట.

"అమ్మా! సుశీ! భోజనం చేద్దువుగాని రావమ్మా;" పిలిచింది తల్లి,

"నాకు ఆకలి కావటం లేదమ్మా. వచ్చే

## నీళ్ళు

పంపు నిండా నీళ్లు
కనుల నిండా నీళ్లు
క్యూలో బిందె
పంపు నీళ్లు బిందెలోకి రావు
కనుల నీళ్లు [illegible]నికి రావు

—సిహెచ్. మధు

టప్పుకు చంద్ర ఇంట్లో ఫోం చేశాను. ఇవ్వేళ సెకండ్‌షోకు ప్రోగ్రాం పెట్టుకొన్నాం. నేను త్వరగా రెడీ కావాలి." అంది సుశీల.

"రోజు మార్చిరోజు ఏం సినిమాలు తల్లీ. నీ జీతమంతా వాటికే ఖర్చుపెట్టేటట్లు వున్నావే.... ఇలాగైతే సంసారాలు సాగినట్లే...." అన్నదామధ్యతరగతి తల్లి.

సుశీల నవ్వుకొంటుంది.

తన జీతంతో ఈ సంసారం సాగుతుందా? చౌదరిచ్చే డబ్బుకు అందంగా 'బోనస్'. 'హోవర్ టైమ్ ఎలొవెన్సు' అని పేర్లు పెట్టింది. ఆ డబ్బుతో ఇంటి అవసరాలూ, తన అవసరాలూ, తన టాయ్‌లెట్ సామానూ, తన శారీస్ అన్నీ కొనుక్కొంటుంది

తనకు జీవితం మీద ఆశలు లేవు.

సినిమాల్లో చూసినట్లు. కథల్లో వ్రాసినట్లు ఏ రాకుమారుడో, ఏ మేడగల కుర్రాడో తనను ప్రేమించి పెళ్ళి చేసుకొంటాడు. అనేది తను నమ్మదు. అంత తెలివితక్కువది కాదు తను.

కార్లూ, మేడమీగ వాళ్ళూ తేలికగా వల్లో పడతారని తమలాంటి వారిమీద కన్నేస్తారు. గాలం విసురుతారు. ట్రై చేస్తారు. పడితే సరే ఉంది వాడుకొంటారు. విసిరేస్తారు. అంతేకాని పెళ్ళి చేసుకోవటమంటూ జరగదు.

కథలు, సినిమాలూ కాదు జీవితాలు. ఆశలు తీరని ఆడ రచయిత్రులు వ్రాసే ఊహల పల్లకీలవంటి "నవలలు" కావు జీవితాలు. పంచ రంగుల ముఖ చిత్రాలూ టెక్నికల్కో కలర్ మూవీలూ కావు జీవితాలు.

తనకు తెలుసు. తను తప్పుడు మార్గంలో పయనిస్తున్నదని. కానీ తన్నెవరు పెళ్ళి చేసుకొంటారు?

కట్నం కావాలి!

తండ్రి కట్నం ఇవ్వలేడు. మరి తన పెళ్ళి, తన కోరికలు, తన శరీరాన్ని ఎలా నిగ్రహించుకోవటం!

అందుకే సమయం చూసింది.

ఆడది "సమయం" చూస్తుంది. తనూ అంతే చేసింది. చౌదరి తన వలలో చిక్కాడు. లేక తనే అతని వలలో చిక్కిందో నేటికీ అర్థం కాలేదు తనకి.

అయినా కాలమే నిర్ణయిస్తుంది. తనెవరు మధ్యన?

తనను రేపు చేసుకోబోయేవాడు ఓ సగటు మనిషి అయి వుంటాడు. పెళ్ళాం పోయో, పెళ్ళాం లేచిపోయో, మరేవిధంగానో జీవితంతో రాజీపడ్డ వ్యక్తి అయి వుంటాడు.

అంతేకానీ జీవితంతో పోటీపడి జీవించటానికి వచ్చే వరుడు తనకు దొరకడు.



"నీ వెలుగుల్ పరోక్షమయి, నేటికి నీడలు పారజొచ్చెడున్"

—చిత్రం : వి. యస్. రావ్, తెనాలి

తనకేకాదు ఏ కట్నం ఇవ్వని అమ్మాయికైనా ఇంతే! ఇంతే!

తను అటువంటి వాణ్ణి కొనుక్కోలేదు. లక్షలు ఖరీదు చేస్తారు అటువంటివారు.

మరి అటువంటప్పుడు తన కోర్కెలు తను తీర్చుకోవటంలో తప్పులేదేమో!

చౌదరి పెళ్ళయినవాడు. అయినా తెలిసే తను పరిచయం పెంచింది. ఆ పరిచయం శారీరక సుఖాలుదాకాపోయింది.

## కళ్ళుండటం

క్రళ్ళుండటం
చూడ్డానికేనా?
చూడ్డానికేగాదు
కళ్ళముందు జరిగే
కుళ్ళును కడగటానికూడ

—జింబో

ఎందుకు?

ఏమో!

అంతు తెలియని ప్రశ్నలు ఆలోచించే కన్నా వదలివేయటమే మంచిదని— "మూన్ పార్టీ"కి సిద్ధం కాసాగింది.

### 7

మేరీ! చదువుకొంటున్న అమ్మాయి. ఆ అమ్మాయిని హాస్టలు దగ్గర దించాడు శంకు. కానీ మేరీ హాస్టల్‌లోకి పోలేదు. ఈ రోజు శనివారం ఇంటికి పోతానని చెప్పి—లీవ్ పెట్టేసి వచ్చేసింది.

శంకు తిరిగి వచ్చేలోపల తను తన స్నేహితురాలింటికి బయలుదేరింది.

మేరీ, అందంగా వుంటుంది. నల్లగా వుంటుంది. నల్లగా వున్నా ఆ నలుపులో "తళుక్" మనిపించే ఆకర్షణ వుంది. మెరుపు వున్నది. ఆమె శరీరపు నునుపులో ప్రతిబింబం చూసుకోవచ్చు. ఆ శరీరాన్ని పొందటానికి భగవంతునికి ఏం "లంచం" ఇచ్చి పొందిందో!




శంకుతో పరిచయం మేరీకి చాలా గమ్మత్తుగా జరిగింది

శంకు ఫియట్‌తో గాలడీలు చేస్తుంటాడు. అలా అతనోరోజు కాలేజీ రోడ్డులో చాలా స్పీడుగా - హారన్ ఆపకుండా కారు పోనిస్తున్నాడు.

మేరీ, లత, ఉష వాళ్ళు రోడ్డును క్రాస్ చేస్తున్నారు. స్పీడుగా వచ్చే కారును చూసి మేరీ కావాలనే మెల్లిగా నడవసాగింది,

మేరీకి కార్లల్లో ఉన్నవాళ్ళంటే మంట. వాళ్ళకు హృదయాలుండవనీ -వాళ్ళకు దయాదాక్షిణ్యాలుండవని.వాళ్లు కపటులని.. డబ్బుకోసం-పరువుకోసం-ప్రతిష్ట.కోసం - ఎంతటి పనయినా చేస్తారనీ మేరీ భావన!

కమ్యూనిజం అంటే ఇష్టం!

అందుకే ఎక్కడ కమ్యూనిస్టు పార్టీ సభలు జరుగుతున్నా అక్కడ హాజరవుతుంది. అటువంటి మేరీ కార్లు కడ్డంగా స్పీడుగా వస్తున్న కారును చూసి కూడా హంసలా నడిచిపోతుంటే శంకు ఆశ్చర్యపోయాడు, అబ్బురపడ్డాడు.

సడన్ బ్రేక్ వేశాడు.

దర్పంగా. డాబుగా "చావాలని ఉందా!" అడిగాడు.

మేరీ ఇంకా దర్పంగా డాబుగా "చంపాలని వుందా?" అని అంది.

స్టన్ అయ్యాడు శంకు.

"నువ్వేనా కారుకి అడ్డంగా పోయేది?" అన్నాడు.

"నేను కాదు రోడ్డు."

"అంటే."

"రోడ్డువుంది కాబట్టీ పోయాను. లేకపోతే ఎలా పోతానూ? నీ కారుక్రింద పడితే ఏమన్నా మోక్షం వస్తుందని పడాలంటావా?" అని అడిగింది.

ఒక అమ్మాయి నీవూ-నీవూ అంటం శంకు సహించలేకపోయాడు.

"మర్యాదగా మాట్లాడటం నేర్చుకో" అన్నాడు.

"నీవూ నేర్చుకుంటె సంతోషిస్తాం. కారుందని మిడిసిపడకు" అంది మేరీ సీరియస్‌గా.

అంతలో మిగతా అమ్మాయిలు "అతనితో ఎందుకే.... పదవే పోదాం!" అని అంటంతో మేరీ హంసలా కదలి వెళ్ళిపోయింది.

మేరీని ముందూ. వెనకా. సొంపులు. వొంపులు చూసి "దాసోహం" అన్నాడు శంకు.

ఆ రోజు నుంచీ పనివున్నా లేకపోయినా కాలేజీ రోడులో బీట్ వేయసాగాడు శంకు.


అతని అంతస్తునూ. హోదాను కూడా మర్చిపోయాడు. ప్రేమ మరి గుడ్డిదికదా!


శంకు కారుకు "మేరీ కారు" అని అమ్మాయిలు పేరుపెట్టేశారు, తర్వాత మేరీ వెక్కిరించటం- శంకు సహించటం మేరీ చేరువవటం-శంకు దయ చూపటం- అంతా జరిగాయి!

మేరీకి అమ్మా. అయ్యా గుర్తుకొచ్చారు, మేరీది ఓ పల్లెటూరు. ఆ పల్లెటూర్లో "ఉత్తరపల్లి" వాళ్ళది. అందులో పుట్టింది ఆ అందాల నల్ల మాణిక్యం!

అయ్య దగ్గరున్న బస్తీలో ఓన వృత్తి చేసుకొంటుంటాడు. అమ్మ పొలం పనులకు,నారు పీకటం,నాట్లువేయటం,కుప్పలు వేయటం, కల్లం చేయటం, తూర్పార పట్టడం మొదలగు పనులకు పోయేది. పోతుంటుంది. తను అక్కడ పదిదాకా చదివింది.

ఎలాగైనా తను పెద్దది కావాలి. కార్లు సంపాదించాలి. అధికారం సంపాదించాలి, ఇంకా ఏమేమో చేయాలి....





అందుకే,

దృఢ నిశ్చయంతో ఈ మిషన్ కాలేజీలో చేరింది.

అంతా ఫ్రీ !

అయితే, సౌఖ్యాలు?

ఓ పెద్ద మనిషి నీడ కావాలి. దొరికాడు శంకు. శంకు పెళ్ళయినవాడే అయినా సహృదయమున్న మనిషి. అతని దగ్గర తను నెలా ఐదొందలు తీసుకొంటుంది. ఐదు రూపాయలు ఇచ్చినట్లుగా ఫీలవుతాడు కానీ ఐదొందలు ఇచ్చానే అని ఏకోశానా బాధపడడు. నిజంగా శంకు మంచివాడు.

తనుంటే చాలు! అతనికి ప్రపంచ మక్కరలేదు. తనలో స్వర్గ సౌఖ్యాలన్నీ చూస్తాడు. అతన్ని ఆనందపెట్టి, తనూ ఆనంద పడ్తున్నది. తనకీ జన్మచాలు.

లేకపోతే అదే పల్లెలో ఉంటె....తనను ఎవరికో ఇచ్చి పెళ్ళి చేసేవాడు అయ్యా. ఏ పాలేరుకో, ఏ జీతగాడికో ఇచ్చి చేసేవాడు.

అప్పుడు తన బ్రతుకు చాలా సాధారణంగా ఉండేది. అంట తప్పేలలో ఉండేది.

అయినా తనకు జీవితంమీద అట్టే ఆశలు లేవు.

ఏదో చేద్దాం. ఏదో సరిచేద్దాం అనే ఆశ పోయింది.

ఎందుకు జీవిస్తుందో తనకే తెలియదు.

అయినా జీవించాలి.

తనతోపాటు వచ్చిన మార్గరేట్ దృఢ నిశ్చయంతో, పట్టుదలతో చదువుతూంది. కానీ తను అలా వుండలేకపోతూంది.

తనకు జీవితం కావాలి. సుఖం కావాలి; సౌఖ్యాలు కావాలి.

అందుకే జీవించాలి.

ఇంటి దగ్గర అమ్మేం చేస్తుందో? అయ్యేం చేస్తున్నాడో? అయ్యా తోలును సాపు చేయటంలోనో అమ్మ పాచి పోయిన కాళ్ళకు నూనె రాసుకుంటూనో ఉంటుంది.

ఇవ్వేళ సాయంత్రం!

చిన్న డ్రాయర్. బ్రాసరీలలో తను. తన వళ్ళో తలను పెట్టుకొని శంకు. చౌదరి సుశీల. రాజు నసీ. జీవి చంద్రల ఎదుట....

సర్దాగా. అందరూ....అలా....అలా.... కబుర్లు చెప్పుకొంటుంటే ఎంత హాయిగా వున్నది? మజామజాగాలేదూ? వుంటుంది.

అది కదా జీవితం ! అదికదా
మధుర స్వప్నం!

వెధవ సంఘం! వెధవ కట్టుబాట్లు.

ఇవ్వేళ "మూన్ పార్క్"లో సర్దాగా త్రాగాలట- తినాలట....ఇంకా ఏమేమో చేయాలట.... ఏం చేయాలో?

పోతే పోతుందిగా-

అయినా ఇప్పుడు స్నేహితురాలి దగ్గరకు ఎందుకు? ఇక్కడే ఈ పార్కులో పది నిమిషాలు కూర్చుని, టైమయ్యేసరికి. తమ సంకేత స్థలానికి పోతే పోదూ!

అంటూ మనస్సు మార్చుకొని. పార్కులోకి దారితీసింది.

ఎన్నో కళ్ళు ఆమె మీదకి జెర్రుల్లా ప్రాకాయి.

వాటిని దులపరించుకుంటూ, పోయి వో బెంచీ మీద కూర్చుంది మేరీ.

టైము చూడసాగింది. తనలో తను నవ్వుకోసాగింది. ఆకాశంవైపు చూడ సాగింది.... వెన్నెల.... వెన్నెల...పిండార బోసిన వెన్నెల....

దూరంగా చెట్లచాటున....రొప్పులు....

ఆడమొగ ముఖ్యమైన సమయంలో కలిగే....

ఇక ఆలోచించ లేకపోయింది....

లేచి....శంకు వచ్చే సంకేత స్థలానికి బయలుదేరింది.

నసీ! ఇంటికి వచ్చింది.

బాదరబందీలేదు. ఒక్కతే కూతురు. ఆడింది ఆట. పాడింది పాట. బి.యస్‌సి. చదివింది. తర్వాత ఏం చేయాలో తోచలేదు. ఎమ్. ఎస్‌సి. చేద్దామనుకొంది."

బోర్! వెధవ చదువులో ఏముందనుకొంది.

కప్పల్నీ, ఎలుకల్నీ కోసి చూసి నేర్చుకున్నది చాలనుకొంది. అందుకే కారులో షికార్లకూ, క్లబ్బులకూ బయలుదేరింది.

కాలేజీలో మగవాళ్ళను ముప్పుతిప్పలు పెట్టిన ఘనత నసీకే దక్కింది.

నసీ అంటే అందరూ భయపడ్తారు.

ఆమె తండ్రి మీర్‌ఖాసిం అంటే అందరికీ హడల్. ఆయన మినిస్టర్ల మనిషి. ప్రాణాలు తీయాలన్నా. ప్రాణాలు పోయాలన్నా మీర్‌ఖాసింకు చిటికలో పని.

ఆయన ఏకైక గారాబాల కూతురు నసీ.

నసీకి మగవాళ్ళంటే భయం లేదు. రోజుకో డ్రస్‌లో అర్ధనగ్నంగా, ముప్పావు నగ్నంగా రకరకాల రంగుల డ్రస్సుల్లో అలంకరించుకుంటుంది. రోజుకో హెయిర్ స్టయిల్, రోజుకో లిప్‌స్టిక్. రోజుకో రంగు పౌడరు ఇలా ఇలా....

నసీ అంటే దేవత, బ్యూటీ క్వీన్. వరల్డు బ్యూటీ. అనే పేర్లు తెచ్చుకొంది. బ్యూటీ కాంపెటీస్టులో పాల్గొని వాళ్ళంతా చూపించి ప్రయిజులుకూడా కొట్టేసింది.

నసీ క్లబ్బుకొస్తే క్లబ్బులో వాళ్ళంతా చిత్తే! నసీ ఎవర్నీ కేర్ చేసేదికాదు.

కానీ! రాజును చూడగానే 'నసీ'కి రాజుపై ఇష్టం కుదిరింది.

రాజు ఆరడుగుల ఎత్తుంటాడు. బలంగా. ఎర్రగా. హుందాగా ఫైన్‌గా ఉంటాడు.

---

మసి బొగ్గులు నవ్వినా
మాణిక్యం మెరిసినా
ఈ నేలకు అందమేకదా
ఇది యుగాల సత్యమేకదా

పూవై అరపూట బ్రతుకినా
మెరుపై త్రుటిసేపు బ్రతికినా
అది జగతికి అలంకారమే
ఆ కాలం అర్థవంతమే

షట్పదియై పలకరించినా
పుష్పికయై పులకరించినా
ఆ రెండిటిదారి ఒక్కటే
ఆవేశపు తీపి ఒక్కటే

— ఇజ్జాడ వెంకట్రావు

అతనిది రింగురింగుల జుత్తు. ఆ జుత్తు క్రింద అందమైన నుదురు. నుదురు క్రింద తమాషా అయిన కవ్వించే, నవ్వే కళ్ళు. సూటిఐన ముక్కు. ఎర్రని నవ్వే పెదవులు-ఎత్తైనఛాతీ....ఆడవాళ్ళను ఆకర్షించే విగ్రహం.

మగవాళ్ళను సైతం అసూయలో ముంచే పర్సనాలిటీ!

నసీయే రాజును పరిచయం చేసుకొంది బిలియార్డ్స్ టేబుల్ దగ్గర.

నసీ ఆడుతుంది బిలియార్డ్స్ చక్కగా. అందుకే స్నేహం కుదిరింది. నసీ అందం రాజును ఏవేవో అందాలసీమల్లోకి తీసుకు పోయింది. అతను ఈ లోకంలో మనిషి కాకుండాపోయాడు.

ఆ లోకాల్లో నసీ లేకుండా తను బ్రతకటం దుర్భర మనుకొన్నాడు రాజు. నసీ రాజు దుర్బలత్వం కనిపెట్టింది.

నసీకీ రాజు లేకుండా నిద్ర పోలేనేమో ననే భయం కొత్తగా జలగలా పట్టుకుంది.

ఓ వాన రాత్రి!

క్లబ్బులో!

సినిమాల్లో లాగా!

వాళ్ళ ఇద్దరి మనస్సులూ, తనువులూ వగైరా కలిశాయి. నసీ తన సౌందర్యాన్నీ, తన శీలాన్నీ మిగిలిన వగైరా శిల్పాన్నీ రాజుకు చూపింది.

రాజు నసీని వదలలేకపోతున్నాడు. నసీ అంతే:

నసీకి రాజంటె ప్రేమ. అతని ఉంగరాల జుత్తుతో యుగ యుగాలుగా ఆడుకో మన్నా ఆడుకోగలదు నసీ!

"కులాలు,మతాలు వేరయినా- మనుష్యులంతా అక్కడ వొకటే" అనే నినాదం నసీ ప్రచారం చేయాలని చూస్తోంది.

నసీ- రాజు ఇంటికి వెళ్ళింది వోమారు.

డింపుల్‌ను చూసింది. డింపుల్ అందంగా లేకపోయినా- ఆమె ఆ అందం కోసం పడే పాట్లు చూసి నవ్వుకొంది.

రాజు తనవాడే ననుకొంది. డింపులో నిస్పృహ చూసింది. రాజును కొంగున ముడివేసుకొన్నది.

రాజూ నసీ మదన సామ్రాజ్యంలో విహరిస్తుంటె - వాళ్ళకు సంఘం - కట్టుబాట్లు. భార్య, పిల్లలు, ఇల్లు, తల్లీ, తండ్రీ- ఇవేమీ గుర్తుకు రావు.

రాజు లేందే నసీ లేదు. నసీ లేందే రాజు ఉన్నాడు.

సాయంత్రం బీచ్‌లో నసీ - రాజు వాళ్ల మిత్రులు శంకు, జీవి-చౌదరీ... అలా... అలా ఏ ముసుగూ లేకుండా - ఏ అడ్డూ లేకుండా విహరించటం నసీకి బాగా నచ్చింది.

రాజుకు సర్వం అర్పించిందీ దానికే.

ఒక ఇంట్లో..
కుక్క-పిల్ల మొరుగుతోంది;
సబ్బుబిళ్ళ అరుగుతోంది
దొంగల్ని తరిమికొట్టాలని కుక్క-పిల్ల;
మాలిన్యాన్ని తొలగించాలని సబ్బుబిళ్ళ;
— కానీ,
వాటి యజమానే దొంగలకు దొంగనీ;
మాలిన్యపు దిబ్బనీ నీకు, నాకు తెలుసు
— కానీ, పాపం —
"కుక్క-పిల్లకేం తెలుసు ???
సబ్బుబిళ్ళకేం తెలుసు ???"

— గిరిబాబు

ఈ రోజు "మూన్ పార్టీ" అట. ఎనిమిది జంటలు స్వర్గంలో నివశించాలట.

నసీకి శృంగారం గదుల్లోనే పరిమితం కావటం ఇష్టంలేదు. స్వేచ్ఛ కావాలి. విదేశాల్లో విచ్చలవిడిగా వున్నట్లు మన దేశంలో ఉండదని నసీ అభిప్రాయం.

మన ఇండియాలో గదుల్లో, చీకటిలో, భయంగా, ఆతృతగా ఏదో తప్పుగా శృంగారం జరుపుకొంటారు.

అదే ఇష్టముండదు నసీకి.

అందుకే 'బ్యూటీ బీచ్ క్లినిక్'కు పోవాలన్నా, మూన్ పార్టీలకు పోవాలన్నా ఇష్టం. సరదా.

మూన్ పార్టీకి రెడీ కాసాగింది.

"డాడీ" ఏదో మీటింగుకు వెళ్ళాడు. మమ్మీ స్వర్గంలో వున్నది. మమ్మీ స్వర్గంలో నుంచి తన పనులు చూస్తాంటుందా? అనే భయం అప్పుడప్పుడు నసీని కంగారు పెడ్తూంటుంది.

కానీ వెంటనే, స్వర్గ నరకాలు న్యూసెన్సు. అవి లేవు. మనిషి మనస్సుల్లోనే స్వర్గ నరకాలున్నాయి. స్వర్గాన్ని సృష్టించుకోవడంలోనే మనిషి కృతకృత్యుడు కావాలి, అని మనస్సుకు సమాధానం చెప్పుకొంటుంది.

అయినా అదంతా ఆలోచిస్తూ కూర్చుంటే మనస్సు ఆవేదనగా, భయంగా, దిగులుగా, ఏడుపు వచ్చేటట్లుగా వుంటుంది. అందుకే మనస్సును ఆలోచించనీయదు నసీ!

ఎప్పుడూ ఏదో ఒక పనిలో ఉంటూనే ఉంటుంది.

పార్టీకి సిద్ధమై పోతూంది.

రాజు కోసం ఎదురు చూస్తూంది.


## 9

చంద్ర అతిలోక సౌందర్యవతి. చిన్నప్పుడే 'అందాల రాశి' పుట్టింది అని అనుకొన్నారు.

ఆ తర్వాత తర్వాత స్కూల్లో, హైస్కూల్లో, కాలేజీలో చంద్రను "బ్యూటీ స్పాట్"ని చేశారు.

అయితే చంద్ర మనస్సు పొరల్లో ఒకే ఒక కోరిక వున్నది. అదేమంటె తాను తారాపథంలో చుక్కై నిలవాలని, వెలగాలని.

ప్రతి సినిమా చూసేది. ప్రతి హీరోయిన్నూ పరిశీలించేది. తనకు తెలియకుండానే ఆ హీరోయిన్ నటన, హావభావాలూ, నడక, ముస్తాబు అన్నీ తన జీవితంలోకి ప్రవేశపెట్టేది.






"ఒక దివ్వియ మలిగిన, వేరొక దివ్వియ వెలుగును"

చిత్రం :- పవని కిరణ్, తెనాలి

తండ్రి గెజిటెడ్ ఆఫీసరు. కూతురు షోకులకు ఆ తల్లి తండ్రులు ఏనాడూ అడ్డు చెప్పలేదు. ఇంకా ప్రోత్సాహమిచ్చారు. భరతనాట్యం నేర్చుకొన్నది. ఇంగ్లీషు, హిందీ, తెలుగు, అరవం, కన్నడం పోస్టుద్వారా ఫ్రెంచి భాషలు క్షుణ్ణంగా నేర్చుకొంది. మాట్లాడగలదు. రాయగలదు.

నటనంటె ఇష్టం! కానీ సినిమా రంగంలో నటిగా రావాలంటే కష్టం.

అప్పుడు తెలిశాడు జీవి.

ఒకానొక ఫంక్షనులో జీవితో ప్రఖ్యాత డైరెక్టరు వొకతను వొరేయ్ - వొరేయ్ అంటూ మాట్లాడటం చూసింది.

జీవి ఆ వూరువాడేనని తెలుసుకొంది.

ఒక రోజు జీవి ఇంటికి వెళ్ళింది. జీవిని కలుసుకొన్నది. అందమైన అమ్మాయి తన కోసం వెతుక్కుంటూ వచ్చేసరికి జీవి ఉక్కిరి బిక్కిరయిపోయాడు.

భార్యకూ పరిచయం చేశాడు.

చంద్ర- సినిమాల్లో చేరాలని ఉందనీ, మీకు ప్రఖ్యాత డైరెక్టరుగారు తెలుసుకదా-కాస్త రికమండేషన్ చేయమనీ" కోరింది.

జీవి కాలేజీ రోజుల్లో నాటకాలూ-వేషాలూగట్రా వేసేవాడు. అప్పుడు ఈ ప్రఖ్యాత డైరెక్టరు జీవికి క్లాసుమేటు. ఆప్తమిత్రుడు కూడానూ. కళను ఉద్ధరించా లనే ఉద్దేశ్యంతో వాడు "సినిమా" ప్రపంచాన్ని ఎన్నుకొన్నాడు.

ఇకనేం! చెప్పి చూస్తానన్నాడు జీవి.

ఆ అమ్మాయి కొండ ఎక్కినంత సంతోషపడింది రకరకాలుగా థ్యాంక్సులు చెప్పింది. వీడ్కోలు తీసుకొంది.

జీవి భార్య శాంత కూడా రికమెండ్ చేసింది "ఆ అమ్మాయి బావుంది - మీ ఫ్రెండ్‌కు చెప్పి వేషం ఇప్పించండి. లక్ ఉంటే పైకి వస్తుంది. అప్పుడు చేర్పించిన ఘనత మీకే దక్కుతుంది" అని.

"సరే", అన్నాడు జీవి.

ఆరోజే ఆ డైరెక్టర్‌కు ట్రంక్ చేశాడు అతను త్వరలోనే ఆ వూరు వస్తాననీ, ఆ అమ్మాయి ఫొటోలు రెడీ చేసి ఉంచమని చెప్పాడు.

జీవి తిరిగి చంద్రకు ఫోన్ చేశాడు.


చంద్ర సంబరపడి. మర్నాడే ఫొటోలు దిగి - మూడోనాటికి ప్రింటులు జీవి చేతికిచ్చింది.

ఆ ఫొటోలు చూసి జీవి బుర్ర తిరిగింది. అంత అందంగా అద్భుతంగా అపురూపంగా వున్నది చంద్ర. అంత ఫొటోజెనిక్ ఫేస్ ఆమెది.

త్వరలోనే వచ్చాడు డైరెక్టర్. ఫొటోలు చూసి ఆశ్చర్యపోయాడు. "ఇంత అందమైన అమ్మాయి వుందని తెలియదు ఈ పట్టణంలో. ఈ పాటికి బ్రహ్మాండమైన హీరోయిన్ని చేసేవాడ్ని" అని కన్నుగీటి "నీ ఫ్రెండా!" అని అడిగాడు.

జీవికి తెలుసు వాడు రసికుడని.

అందుకే "యా" అన్నాడు.



"మనకో కాల్‌షీట్!" అన్నాడు డైరెక్టరు.

జీవికి కోపం వచ్చింది "షి ఈజ్ మై ఫ్రెండ్ ఎన్డ్ మై రెలిటివ్ బి కేర్...." అన్నాడు.

"అంత కంగారుపడకు భాయీ! నువ్వు పూర్తిగా పీల్చిన తర్వాతే ఆ పుష్పాన్ని ఇలా పారెయ్. నేనూ వొకసారి వాసన చూస్తాను. ఇందులో తప్పేముంది భాయ్!" అంటూ "మరి తెలుగు హీరోలా సెంటిమెంట్ ఫూల్లాగున్నావ్!" అనీ అన్నాడు.

"సరె, ఇంతకీ వేషం ఎప్పుడు...." అడిగాడు జీవి.

"ఇప్పుడో కథ స్క్రిప్టు తయారవుతున్నది మహా నగరంలో. డిఫినెట్‌గా ఆ అమ్మాయినే నేను హీరోయిన్‌గా బుక్ చేస్తాను. కానీ నాకు ఛాన్సు ఇస్తేనే!" అని నిర్మొహమాటంగా అన్నాడు.

జీవి సరే ననక తప్పలేదు.

తర్వాత ఆలోచించాడు. తను అనుభవించకుండా ఈ రోగ్ గాడికి అర్పించటమేమిటని.

ఆ రోజునుంచే చంద్రతో చనువుగా వున్నాడు. తప్పక ఛాన్సు ఇప్పిస్తానని, ఆరు నెలలు టైము పడుతుందనీ చెప్పాడు. ఒకసారి స్టుడియోకి తీసుకుపోయి స్క్రీన్ టెస్టు, మేకప్ టెస్టులూ దగరుండి చేయించాడు. దీంతో చంద్రకు జీవిమీద గురి కుదిరింది.

సర్దాగా మాట్లాడుకునే సమయంలో—

"రాణీగారికి మా మీద ఇంకా దయకలగలేదు" అన్నాడు ఓరోజు జీవి.

చంద్ర గ్రహించింది. మౌనం వహించింది.

మౌనమే అంగీకారం కదా తెలుగు దేశంలో. జీవి ముందడుకు వేశాడు. చంద్ర చేయూత నిచ్చింది.

ఆరోజే వాళ్ళ "అనుబంధం" ఏర్పర్చుకొన్నారు.

జీవికీ, చంద్రకూ బ్యూటీ బీచ్ క్లినిక్‌లూ, మూన్ పార్టీలు క్రొత్త. శంకు పరిచయంతో అవన్నీ వొక్కొటొక్కటే జాగ్రత్తగా అలవాటు చేసుకొంటున్నాడు జీవి.

శంకు చంద్రను కూడా తీసుకురమ్మనమన్నాడు బ్యూటీ బీచ్ క్లినిక్‌కు.

చంద్ర వచ్చింది. మొదట్లో సిగ్గుపడినా అక్కడ అంత మంది ఆడ,మగా వుండగా లేంది తనకు సిగ్గేమిటని.... సిగ్గుతెరని పైకెత్తేసింది.

జీవి తలను వళ్లో పెట్టుకొని-ఆనందాన్ని అనుభవించింది.

ఆడపిల్ల జీవితంలో అవి మధురమైన ఘట్టాలు కావా?

చంద్రకు వొకటే ఆశ!

ఎలాగైనా ప్రఖ్యాత తార కావాలని. అందుకే "జీవి"కి సర్వం అర్పించింది.

భగవంతునికి సర్వం అర్పిస్తేనే కదా-అతను వరం ఇచ్చేది. జీవి చంద్రపాలిట భగవంతుడు. అందుకే అర్పించింది. వరం ఇవ్వలేకపోతాడా?

ఈరోజు మూన్ పార్టీ అట. అదెలా ఉంటుందో. ఏది ఏమైనా జీవితో పరిచయం - సుందర స్వప్నాలలో విహరిస్తున్నట్టున్నది ఆమెకు.

## కడలి ఆశ

కడలికి ... ఎంత ఆశో
కోటానుకోట్ల ఖరీదుచేసే
రత్నాల రాసులు దాచుకొని
కూడా
నువ్వు విసిరే ప్రతి గాజు
ముక్కకూ రాత్రికి
నోరు తెరుస్తుంది

-మురికిపూడి ప్రకాశరావు

జీవి నచ్చేటైము అవుతూంది. బయలుదేరటానికి సిద్ధపడసాగింది డాడీ మమ్మీలు, సిస్టర్ ఎన్డ్ బ్రదర్స్ పిక్చర్‌కు పోయారు. ఇక అద్దే ముందీ! అదేమంటే స్నేహితురాలు - ఉండనే వుంటుంది.

## 10

బయలుదేరిన చౌదరి, శంకు, రాజు, జీవిలు. తమతమ సంకేత స్థలాలలో తమ ఆడ దోస్తులను కలుసుకొని కూనిరాగాలతో నాలు కార్లూ "యూత్ క్లబ్" ముందు ఆగాయి. నాలు కార్ల డోర్లూ వొక్కసారే ధ్వనులతో తెరుచుకొన్నాయి. తిరిగి వెంటనే ఒకే ధ్వనితో మూసుకొన్నాయి. ఎనిమిదిమందీ వుషారుగా లోపలకి దారి తీశారు.

అదీ! యూత్ క్లబ్!"

దానికి ఆశయా లున్నాయి. ఆ ఆశయాలు ముచ్చటగా రెండే రెండు. ఒకటి అనుభవించు - మరిచిపో! రెండు సంపాదించు. ఆనందించు. ఈ రెండు ప్రాతిపదికల మీదా ఆ క్లబ్బు నడుస్తూంది. మానవ జన్మ ఎత్తింది అనుభవించటానికే. అందుకే అనుభవించు. తిను-త్రాగు-వ్యభిచరించు కానీ అంతా మర్చిపో! లేకపోతే కొన్ని శాపాలు తగలవచ్చు. ఇది భారతదేశం కదా సన్యాసులకు కొదవవుండదు. రెండు-సంపాదించు- ఎలాగైనా- అక్రమంగా, అన్యాయంగా, మోసంగా, లంచంగా, స్మగ్లర్‌గా- ఎలాగైనా- తర్వాత ఆనందించు- ఆలోచించవద్దు, ఆలోచించావా పతనం తప్పదు.


ముఖ్యంగా ఈ సిద్ధాంతాలు చాలామంది యువకులు- మరీ ధనిక వర్గానికి బాగా ఆకర్షించాయి. క్లబ్బు స్థాపించిన ఘనతి కాలానికే దిన దినాభివృద్ధి గాంచింది.

ఆ క్లబ్బు నడిపేదీ వో పెద్ద స్మగ్లర్ అని నానుడి. ఆ క్లబ్‌లో అప్పుడప్పుడు "హరేరామ హరేకృష్ణ" భజనలు జరుగుతుంటాయి. పాశ్చాత్యులు కూడా పాల్గొంటారు.

ఇంకా పెద్ద పెద్ద నాయకులను పిలిపించుకొని వారి ఆశీస్సులను పొందుతుంటారు ఆ క్లబ్బు గ్రూపంతా.

ముఖ్యమైన మెంబర్లు ఇలా "మూన్ పార్టీలు", "చుక్కా పార్టీలు" అప్పుడప్పుడు జరుపుకొంటుంటారు. చుక్కా పార్టీలు రెండు రకాలు ఉంటాయి. అవేమిటో ప్రస్తుతం అప్రస్తుతం!

చౌదరి, శంకు, జీవి. రాజు జంటలు క్లబ్బులోకి రాగానే అక్కడ వేచియున్న మరో నాల్గు జంటలు హాయ్! హాయ్!....



హలో....హలో....అంటూ వీళ్ళను ఆహ్వానించారు.

ఎనిమిది మంది అమ్మాయిలు (యువతులు అని అనవచ్చును). ఎనిమిది మంది అబ్బాయిలు (పెద్ద మనుష్యులు అని అనవలె!) అక్కడ చేరారు. వాళ్ళల్లో చాలా మంది తెలుగువారే, గుంటూరు, కృష్ణా జిల్లాల తెలుగువారే అయినా తెలుగు మాట్లాడరు. అంతా ఇంగ్లీషు ఆ భాషకు యథేచ్ఛమైన అనువాదం ఇది.

"హాయ్! ఆర్ రెడీ?"

"హా!"

"మరి ఇప్పుడు ఓ రౌండు వేద్దామా?"

"నో! ఫ్రెండ్! అంతా అక్కడే...."

"వై.... (ఎందుకు?)"

"డ్రైవింగ్ ఉంటుంది కదా...."

"హాయ్ నసీ!"

"హాయ్ చంద్రా...."

"వోహ్! మేరీ.... సుశీ...."

"హాయ్.... హాయ్...."

"చాలా సంతోషం.... ఛాలా సంతోషం...."

"అందరం కలుసుకున్నాం-ఆనందం-ఆనందం. చాలా ఆనందం. (హేపీ హేపీ వెరీ హేపీ)

వోహ్!...."

కిలకిలలు. పకపకలు. ఇకఇకలు. హహ్వాలు....

"కమాన్! లెటజ్ టేక్ ఈచ్ ఒన్ పెగ్!"

"వాటీజ్ యువర్ వొపీనియన్ లేడీస్!"

"యా...."

మాటిమాటికి 'యా' అంటూ, 'యూ నో' అంటం ('ఈ నో' కాదు)-ఇంగ్లీషు రానివారు, ఇంగ్లీషువారు కానివారు. తనకూ ఇంగ్లీషు వచ్చు అని పడే పాట్లలో రెండు ప్లాటు!

"యా-య్యా!" అని పాడింది క్రిస్టీ క్రిస్టీ ఆంగ్ల వనిత. అంతా తప్పట్లు. డాన్సులు.

తలో పెగ్గు బిగించారు. త్రాగింది ఒక పెగ్గు కాబట్టే, ఖుషీగా, సర్దాగా, విలాసంగా జోకులు వేస్తున్నారు.

"తొమ్మిదయింది."

"సైన్!"

"అరె, బాప్‌రే...."

"కమాన్.... కమాన్...."

"బట్లర్స్! అన్నీ ఆరేంజ్ చేయండి"

"మరి, బయలుదేరదామా!"

"యా—"

"యూనో.... అది మర్చిపోవద్దు"

"యా—"



"ఆకుల్ రాలని పూలు వాడని వసంతారామ మధ్యమ్ములో"

—చిత్రం : ఈశ్వర్, కాకినాడ-3

"రెడీ.... రెడీ"

గందరగోళం.... కిలకిలలు— పకపకలు-గలగలలు- గరగరలు, బయలుదేరాయి ఎనిమిది జంటలు,

వాళ్ళు పుట్టింది ఎక్కడో, పెరిగింది ఎక్కడో. కానీ వాళ్ళు వున్నది అక్కడ. ఎవరికి ఎవరూ ఏమీకారు. వొకరికి వొకరు ఏమీకారు. వారు భార్యాభర్తలు కారు-స్నేహితులు కారు, హితులు కారు. అంతా కాంట్రాక్టు వ్యవహారం. వ్యాపారస్తులు, ధనవంతులు చేయని వ్యాపారం వుండదు కదా. అది "జీవితాల వ్యాపారం."

అక్కడున్న ఏ స్త్రీకీ, ఏ పురుషుడూ ఏమీ కాడు. కాని అక్కడ అనురాగం, ఆప్యాయత, ఆనందం విలసిల్లుతూంది.

వాళ్ళని బాయ్ ఫ్రెండ్స్ : వీళ్ళని గర్ల్ ఫ్రెండ్స్ అని అంటుంది. అనమంటుంది నాగరికత.

నాగరికతకు పనిలేదు. ఆడ-మొగను బంధాలు లేకుండానే బంధాలుకాని బంధాలతో ముడి వేస్తుంది.

హేట్సాఫ్టు నాగరికత.

సెలయేటిలా గలగలా కిలకిలా రెండేసి జంటల చొప్పున కార్లలో ఎక్కారు.

ఎవరి జంట వారికే.. వెనక వోజంట ముందోజంట....


అక్కడ ఇద్దరు నౌకర్లున్నారు. వాళ్ళని "బట్లర్లు" అంటారు వాళ్ళు. వాళ్ళందరికీ కావలసిన పానీయాలూ, తిండ్లు. పండ్లు ముక్కలు. చెక్కలు. అన్నీ డిక్కీలలో అమర్చారు.

కార్లు బయలుదేరుతుంటే ఆ నవ్వుల ధ్వనులకు. వాళ్ళిద్దరూ ఏడ్వలేక నవ్వుతూ ఉండిపోయారు. బట్లర్లు, నౌకర్లు అంటే వాక్యాలకోరు.

తమ దురదృష్టానికి కృంగిపోయారు.

తమ నూటయాభై రూపాయల జీతానికి విసిగిపోయారు. మరి .... ఏం....ఏం .... చేయాలి?

మనుష్యులు పెద్దవారు కావాలంటే ఏం చేయాలి? అదే వాళ్ళ తపన!





క్రిందటి ఏడాది.... అక్కడ పనిచేసిన ఇద్దరు బట్లర్లు నేడు పెద్ద కంట్రాక్టర్లు.

ఆ శుభతరుణంకోసం ఎదురుచూస్తూ ఉండిపోయారు ఆ వెర్రి మనుష్యులు - ఆ ఆశాజీవులు.

## 11

నాల్గు కార్లూ పోతున్నాయి. ముందు ఓ జంట. వెనక ఓ జంట ఆ జంటలు క్షణం ఎడబాయ



లేనట్లు, శరీరాలు తాకి కూర్చొందే సుఖం లేనట్లు, అంటుకొని కూర్చున్నారు. ఆడ వాళ్ళు ప్రాణంలేనట్లు మొగవాడిమీద వ్రాలి పోయి వున్నారు. వొక చేత్తో డ్రయివింగ్ మరోచేత్తో ప్రియురాలితో సరసం - ముందు సీట్లో కూర్చున్నవారు చేస్తున్నవారు. వెనక సీట్లో కూర్చున్న వారికి పూర్తి స్వేచ్ఛ వున్నది. మరి వారికి రెండు చేతులూ. కాళ్ళూ ఫ్రీగా వున్నాయికదా! కార్లు "రంయ్"న పోతున్నాయి.

వెన్నెల వెలుగు చంద్రుని వెలుగు. ప్రశాంతమైన వెలుగు చీకటిని పారద్రోలే వెలుగు. ఆ వెలుగులోకి కార్లు రంయ్మన-కమ్మన పోతున్నాయి. ముందు ముందుకు పోతున్నాయి. దూసుకుపోతున్నాయి. రాకెట్లలా పోతున్నాయి. చక్రాలు లేనట్లు పోతున్నాయి. శరీరాలు లేనట్లున్నాయి. మనస్సులు గాలిలో కలిసి పోయాయి. సుఖం, సుఖం.... పరమ సుఖం.... ఆనందం....ఆనందం....

మూన్ప్లేసు ముప్పై కిలోమీటర్లు వుంటుంది అంటే మిగతా చోట్ల మూన్ లేనట్లు కాదు.

కార్లు పోటీపడ్డాయి.

ఎవరి కారు ముందు పోతుందో....

పందెం....? పందెం?

కార్లు పోతూనే వున్నాయి.... పందెం కాస్తున్నారు.... పెద్దగా గొంతెత్తిఅరుస్తూ- ఆడవాళ్ళు నవ్వుతున్నారు. పకపకా నవ్వుతున్నారు. తమాషాగా పొట్టలు పట్టుకొని విరగపడ్తున్నారు.

"ఎవరి కారు ముందు పోతే ఆ కారులో వున్న నలుగురికీ పన్నెండువేలు మిగతా పన్నెండుమందీ ఇవ్వాలి తలో వెయ్యి చొప్పున."

వెనక సీట్లల్లోని వారు అరచి అరచి చెప్పిన సారాంశం, "పోటీ పలం" అదీ.

ఇంకేం!

కార్లు ముందుకు దూకుతున్నాయ్!

పోటీ—పోటీ........

రాజు కారు, శంకు కారు, చౌదరి కారు, జీవికారు.

శంకు కారు, రాజు కారు, జీవి కారు, చౌదరి కారు.

రాజు కారు .... చౌదరి కారు .... శంకు కారు....జీవి కారు....

పోటీ! పోటీ! ఉత్సాహం.... వినోదం ఆనందం.... విపరీతి....

రాజు రాణి వచ్చింది.

మరుక్షణంలోనే పావరి, కంపు, జోడి రాళ్లు వచ్చాయి వరుసగా.

అందరూ దిగారు.

"లక్కీ ఫెలోస్!" అన్నారు 'రాజుల'-పసీమను, మిగతా జంటలు.

వన్నెంటుమంది అభినందించారు ఆ జంటల్ని.

ఫినాన్ ప్లేసుకు వచ్చారు. వాళ్లు గురించి పోటీని గురించి మాట్లాడుకొంటూ—

అవతాళ్ళు తాము ఎలా ఎన్నుకొయిన్ అయింది చెప్తున్నారు. కన్ను, ముక్కు నోరూ, కాళ్ళూ, చేతులూ త్రిప్పుతూ.

మగవారు గంభీరంగా ఫోజులు కొడుతూ వింటున్నారు.

అక్కడి వాతావరణం మనోహరంగా వుంటుంది. కొండ-కొండ ప్రక్క సెలయేరు, సెలయేరు పైన దిబ్బ. దిబ్బమీద పచ్చటిగడ్డి, గడ్డిపైన పడే వెన్నెలవెలుగు- ఆ పల్లటిగాలి, చుట్టూ పెద్ద పెద్ద చెట్లు, ఆ చెట్ల నీడల్లో, ఆ వెన్నెల రాత్రిలో అక్కడ పదహారు మంది చేరారు. పట్టణానికి దూరంగా - ఎవ్వరూ కన్పించని, ఎవ్వరూ రాని ప్రదేశమది........ఆనందం కోసం - సౌఖ్యంకోసం వచ్చారు.

ఎవరి డిక్కీలో వున్న సామాను వారు అంతా దిబ్బమీదకు చేర్చారు.

నాల్గు తివాచీలు పర్చారు. రెండు ప్లాం

# వ్యవస్థ

త్రాగి నేనులోన పొమ్మకు
కష్టముక్కన్న చిం
అబ్బాదనతోని యుపలమ్మకు
నప్పుచేయు? కాన్తమేం

— గ్రామ్యమేష్

రేయి పరిచారు. ప్లాం ప్లేట్లు మీద లెంకాల విస్కీ, బ్రాందీ, బీర్, జిన్, విస్కీలు. సోడాలు, ఐస్ దాన్యులు, గ్లాసులు, సిగరెట్స్, ఆజీలు, పాకాలు, సిమ్లేట్, యాపిల్స్, చక్కెరకేళీలు, ద్రాక్ష....వాటర్మిలన్.... అంతా అక్కడున్నది....

"నౌ!" అన్నాడు ఒకడు.

"స్టార్ట్ ఫస్ట్ ఫన్ పెగ్ ...."

"ఫస్ట్ రౌండ్.... సేమ్ డ్రింకా?"

"నో....నో....ఫస్టు డ్రింక్.... సెం రౌండ్."

"ఓ. కే."

"హా....హా...."

"కాక్ టెయిల్...."

"మైడియర్ గర్ల్స్....పార్టిసిపేట్.."

అమ్మాయిల చేతులు గ్లాసుల్లో బ్రాందీలను పంచాయి.

ఛీర్స్! ఛీర్స్! ఛీర్స్! ఛీర్స్!

పదహారు గొంతుకల ఛీర్స్ నవ్వులు - కకకల - ఇకఇకలు. త్రాగుతున్నారు ద్రాక్ష.

గ్లాసుల్లోని ద్రవం ఆనందాన్ని కడుపుల్లోకి నింపుతున్నారు. మనస్సుల్లోకి మత్తునిస్తున్నది.

అమ్మాయిలూ త్రాగుతున్నారు. అబ్బాయిలూ త్రాగుతున్నారు. పమిటలు జారుతున్నాయి.... త్రాగుతూ సిగరెట్స్.... ఖరీదైన - ఇండియాలో తయారు కాని సిగరెట్లు-ఇండియా మనుష్యులు — అదీ అదనుగా. త్రాగుతున్నారు-ప్రతిసారి పదహారు సిగరెట్లు....

సగం త్రాగటం-అవతల పారేయటం....

పెగ్గులు-పెగ్గులు.

త్రాగుతూ (ద్రవం)

త్రాగుతూ (పొగ)

రౌండ్ ....రౌండ్

నవ్వులు కొరుకుతున్నారు. ఆపిల్లు తింటున్నారు. పకోడీలు నములుతున్నారు. ఒకరిని ఒకరు చూస్తున్నారు.

"ఆగండి....!" అరిచిందో గొంతు.

అటువైపు చూశారు అంతా.

"త్రాగటానికి తినటానికేనా మనం వచ్చింది."

నో. నో .... లెటజ్ డాన్స్!" అని అన్నాడు.

అదో ఆజ్ఞ అయినట్లు-అంతా లేచారు.

జట్లు జట్లుగా డాన్సులు చేయసాగారు. ఒకతను "టేప్" ఆన్ చేశాడు.

ఇంగ్లీషు సంగీతం.

లయబద్ధంగా అడుగులు పడుతున్నాయి. మధ్య మధ్య గాఢంగా కౌగలించుకొంటున్నారు. బ్రాందీ, విస్కీ పెదవులు ముద్దులు పెట్టుకొంటున్నాయి. అలా డాన్సు చేస్తూ త్రాగుతున్నారు. వాళ్ళల్లో ఉత్సాహం పెరుగుతూంది. ఆవేశం రగులుతూంది.... త్రాగుతున్నారు, త్రాగుతున్నారు....పమిటలు జారిపోయాయి పూర్తిగా.

అలా.... అలా.... ఉండగా....

"స్టాప్!" మరో అతని అరుపు.

ఆగాయి పాదాలు.

"మనం మరీ మత్తుగా ఉన్నాం. అందువల్ల ఓసారి స్విమ్మింగ్ చేద్దాం-"

"యా...."


"యా...."

పదహారు "యాలు" వచ్చాయి.

ఆడవాళ్ళంతా బ్రాసరీ లూ- కట్ డ్రాయర్లతో, మగవాళ్ళంతా డ్రాయర్లతో రెడీ అయ్యారు.

వన్-టూ-త్రీ!

ఆ సెలయేటిలో దూకారు.



జట్లు జట్లుగా ఈత్తున్నారు. కాస్సేపు ఈది ఈది అలసిపోయారు తిరిగి వడ్డుకు వచ్చారు. పకపకలు- నవ్వులు....

"నౌ ఈట్...." మరో ఆజ్ఞ.

అంతా కబుర్లు చెప్పుకొంటూ ఎంగిలి అనేది లేకుండా తింటూ, తి ని పిం చు కొంటూ తింటున్నారు.

జోక్స్- ఎడల్టు జోక్సు నవ్వులు.... నవ్వులు.

ప్రపంచాన్ని జయించిన ఆనందం పర మానందం.

తింటం అయింది.

"ఇప్పుడో పందెం?"

"ఏమిటీ?"

"అరగాలిగా సెకండ్ రౌండుకు."

"అందుకు?"

"రన్నింగ్....!"

"ఆ! రన్నింగ్??"

"యా- రన్నింగ్. ఈ గట్టు చుట్టూ పరిగెట్టటం. ముందు లేడీస్!"

"మేం!!!" లేడీస్ అరిచారు.

"య్యా!!!" మొగ గొంతులు.

అందరూ లేచి నిలబడ్డారు. వారింకా బ్రాసరీ, కట్ డ్రాయర్లతోనే వున్నారు. చీరలు జాకెట్లు మర్చిపోయినట్లున్నారు.

"అయితే షరత్!"

"షరత్!

"యా!"

"ఏమిటీ?" గొంతుకలు....

"ఆ బ్రా - ఆకట్ డ్రాయర్లు విడిచేసి దిగంబరంగా పరిగెతాలి...."

"ఛీ! బాబు...."

"ఛీ, పాడు"

"అమ్మో!"

"సిగ్గు...."

"మేం పరిగెత్తం...."

"నో—నో....ఇది పార్టీ! మనలో సిగ్గు లేదు. కమాన్ ఊ పరిగెత్తండి.

"మరి పందెం?" ఆడ గొంతుకలు.

"ఫస్టు ఐదువేలు, సెకండ్ నాల్గువేలు, థర్డ్ మూడువేలు...."

"ఓ కే...."


ఆ ఎనిమిదిమంది యువతులూ దిగంబ రంగా పరిగెత్త సాగారు గట్టు చుట్టూ మధ్యలో ఎనిమిదిమంది యువకులు.

యువకుల్లో ఉద్రేకం; యువతుల్లో ఉత్సాహం!

తప్పట్లు....ఈలలు....ఉత్సాహాలు.

మూడు రౌండ్లు చుట్టారు.

నసీ, చంద్ర, మేరీలకు వరుసగా బహు మతులు ఇవ్వబడతాయి. వాళ్ళు వచ్చారు ప్రథమ, ద్వితీయ, తృతీయంగా.




అయితే, స్త్రీలూ - వూర్కోలేదు....

"యూ ఆర్ ఆల్సో!" అన్నారు.

"వొకే".... అన్నారు పురుషులు.

డ్రాయర్లు విడిచేసి - దిగంబరంగా పురుషులు పరిగెత్తుతున్నారు. స్త్రీలూ రిఫరీ లయ్యారు. దిగంబరంగా నిలబడి వాళ్ళకు ఉత్సాహాన్ని కలుగజేస్తున్నారు.

వాళ్ళ బాయ్ ఫ్రెండ్సుకు ఉత్సాహాన్ని పంపుతున్నారు కేకల ద్వారా.

ఆ ప్రదేశమంతా ఉద్రేకం, ఉత్సాహం, ఆనందం.

మొదటగా జీవి, శంకు, మరో అతనూ వచ్చారు. వారికే బహుమతులివ్వబడ తాయి.

"నా గుడ్డలు వేసుకోవచ్చా?"

"నో! ఎంజాయ్ విత్ డ్రింక్స్!"

మళ్లా త్రాగుతున్నారు, తింటున్నారు, తింటూ త్రాగుతున్నారు.

మత్తు.... మత్తు.... కామం, కోరికలు, ఆనందం. ఆ మత్తులో, ఆ కామంలో.... జంటలు. జంటలు ఏర్పడ్డారు.

జంటలు క్రీడిస్తున్నాయి....

జంటలు మారుతున్నాయి.... మను ష్యులు మారుతున్నారు.... కామదేవత ఆ ప్రదేశాన్ని లీజుకు తీసుకున్నది.

జంటలు పూర్తిగా మారాయి.

రాజుకు నసీ, జీవికి చంద్ర. శంకుకు మేరీ, చౌదరికి సుశీల రాలేదు. మిగతా జంటలకూ వారి జంట రాలేదు.

ఎవరికి ఎవరో....

ఎవరికి ఎవరు సొంతమూ!

అందుకే అందరికీ ఆనందమూ!

ఎంజాయ్ ఎంజాయ్!

చంద్రుడు కాస్సేపు మబ్బుల్లో, కాస్సేపు విడిగా.

ఒక సామాన్యమైన మనిషి కిటికీలోంచి గదిలో శృంగారం కాస్సేపు చూసీ చూడ నట్లు చూసినట్లుగా చూస్తున్నాడు.

అదీ మూన్‌లైట్ పార్టీ!

జీవితానికి అంతకంటె ఏం కావాలి? నాగరికత అది. సభ్యత, సంస్కారంగల మానవులు వారు. సంఘంలో గొప్ప వ్యక్తులు వారు.

చంద్రుడు మెల్లిగా వెళ్ళిపోతున్నాడు. ఎంతసేపు చూసినా ఈ భాగోతమేనా అని.

తెల్లవారుతూంది.

అందరూ - దిగంబరంగా - అక్కడ పడివున్నారు.

ఎండ చురుక్కుమంది. విటమిన్ల ఎండ కాదది. అందరూ అందుకే లేచారు. ఆరోగ్యం ముఖ్యం కదా మరి.

వాళ్ళు సిగ్గుపడలేదు, జరిగిన పొర పాట్లకు భయపడలేదు. హాయిగా నవ్వు కొన్నారు. ఇంకా దగ్గరి వారయ్యారు. డ్రస్సులు వేసుకొన్నారు. ఫ్లాస్కుల్లో టీ త్రాగారు.

## నిరాశ

ఒక్క పెదవికూడ —
ఖాళీలేదు —
నా పేరు రాసుకుందామనుకుంటే
ఒక్క హృదయము కూడ —
తెరవిలేదు -
నేను ఆశ్రయిద్దామనుకుంటే.

—ఆశారాజు




తిరిగి ఎవరి జంటలు వారివిగా బయలు దేరారు.

నగర సింహాలు వారిని ఊరి బయట బోర్డుమీద నిలబడి ఊళ్ళోకి రమ్మని ఆహ్వానిస్తున్నాయి.

వాళ్ళు నీరసంగా వున్నా కూడా ,కారు స్పీడుగానే పోతున్నాయి. వారికి రాత్రో బ్రహ్మాండమైన ఆలోచన వచ్చింది. వాళ్ళకు పట్నాలు బోరుకొట్టాయి. ఈ బిజినెస్‌లు. ఈ క్లబ్బులు, ఈ కార్లూ, ఈ మనుష్యులూ అంతా పాతగా అన్పించింది. అందుకే పల్లెల్లో ఏదైనా వ్యాపారం పెట్టాలనుకొన్నారు.

"ఏం పెడ్దాం" అని పదహారుమందీ ఆలోచించారు.


ముందు ఏదైనా మంచి "పల్లెటూరు" చూసి.... సైట్ నిర్ణయించుకొని వద్దామని తీర్మానించుకొన్నారు.

వారికి వెంటనే గుర్తుకొచ్చాడు రామం! రామం 'పల్లెటూరు'లో వుంటున్నాడు..

అక్కడకు పోవటానికి నిర్ణయించుకొన్నారు. అందరు కాదు. నల్గురే. వారే రాజు, శంకు, చౌదరి, జీవి.

## 12

అది అభివృద్ధి గాంచిన పల్లెటూరు.




అక్కడ ఎగ్రికల్చరల్ బి. యస్ సి. చదివి అధునాతనంగా వ్యవసాయం చేస్తున్నాడు రామం.

రామం తండ్రి మంచి ఆస్తిపరుడు. ఊళ్ళో పలుకుబడి, మంచి నడవడి కల గొప్ప వ్యక్తి. ఆ వ్యక్తికి. కుమారుడు రామం. రామం భార్య మీనా.

మీనా ఇంటర్‌మీడియెట్ చదివింది. రామాన్ని అర్థం చేసుకొన్న భార్య. వాళ్ళ ఇల్లు శాంతి నిలయం. ఒక కళా భవనం,

మీనా ఆ ఇంట్లో అడుగుపెట్టిన దగ్గర నుంచి తనను సిరి వరించిందని రామం అభిప్రాయం. "ఏజీ. బి. యస్. సి. చదివావు. ఏదైనా ఉద్యోగం చెయ్" అని మిత్రులు, ప్రోత్సాహకులు సలహాలిచ్చారు రామంకు.

"ఉద్యోగంలో ఏమీ లేదు. అన్నీవున్న నాకు ఆ ఉద్యోగం ఎందుకు? నా బదులు మరో నిరుద్యోగికి అది పరమాన్నమవొచ్చు. నేను నేర్చుకొన్న చదువుతో మన ఊళ్ళోనే అధునాతనమైన వ్యవసాయం చేస్తాను" అన్నాడు రామం.

అందుకు కొందరు నిరుత్సాహపడ్డారు.

తండ్రి ఏమనలేదు. ఆయనకు కొడుకు మీద అపారమైన నమ్మకం. తన కొడుకు చిల్లరవాడు కాదని, అందుకే అధికారమంతా కొడుక్కి వొప్పజెప్పారు.

రామం ఒక ట్రాక్టరు కొన్నాడు. ఆ ట్రాక్టరుతో తన వూళ్లో, చుట్టు ప్రక్కల ఊళ్ళల్లో భూములన్నీ స్వల్ప ధరకు దున్నేటట్లు నిర్ణయించాడు. దీనివలన రైతులకు కాలం ఎంతో కలసి వస్తుంది.

రామం తన పొలంలో అధికోత్పత్తిని ఇచ్చే గింజలువేశాడు. అతని కృషి ఫలించింది. ప్రభుత్వంకూడా ఆతన్ని గుర్తించింది. అతన్ని గురించి, అతని సాగుబడిని గురించీ రేడియోల్లో అతనితో ఇంటర్వ్యూలు ఇచ్చింది.

మీనా తన అదృష్టానికి మురిసిపోయింది.

రామం తన భర్తగా దొరకటం తన అదృష్టం. మొదట్లో తనకీ పట్టణాలలో వుండాలనీ, భర్త ఉద్యోగం చేయాలనీ ఇలా ఇలా ఏవేవో కలలు కనేది. రామం తెలివి గలవాడు. అతడు స్త్రీని చదువుతాడు. ఆమె హావభావాలన్నీ కనిపెట్టి హనీమూన్ ట్రిప్ వేశాడు.

విజయవాడ. గుంటూరు. మద్రాసు. బెంగుళూరు, మైసూరు, ఊటీ. హైదరాబాద్, ఢిల్లీ. ఆగ్రా, బొంబాయి. కలకత్తా. పుణ్యక్షేత్రాలు తిరుపతి. కాళహస్తి. మహానంది, శ్రీశైలం, కంచి. మహాబలిపురం, అన్నవరం, వారణాసి ఇలా అన్నీ

వీలునుబట్టి తిప్పాడు. అలా త్రిప్పుతూ సామాన్య మానవుని జీవితం - అధికారి జీవితం - మధ్య తరగతి జీవితం - సుఖ భోగుల జీవితం - వాటి పరిణామాలూ - అన్నీ చర్చించాడు. దాంతో మీనా పూర్తిగా మారిపోయింది. పూర్తిగా రామం దైపోయింది, తన మనస్సు, ప్రాణం, ఊపిరీ అంతా రామమే.

రామమూ అంతే! రామంకు మీనా అంటే ప్రేమ - తన సర్వస్వం మీనాయే. వాళ్ళది అన్యోన్యమైన దాంపత్యం.

ఆ దాంపత్యానికి ఫలాలుగా రవి,శాంతి.

రామం. మీనాకు రవి, శాంతి అంటే ప్రాణాలు, తాతకూ - నానమ్మకూ వాళ్ళు చిరు దీపాలు. ఇంటికి కంటికి వెలుగులు.

రామం చెల్లెళ్ళందరికీ చక్కగా. వైభవోపేతంగా పెళ్ళిళ్ళు చేశాడు. హాయిగా ఇప్పుడు తల్లి తండ్రులతో, సహృదయురాలైన భార్యతో, ఇద్దరు చిట్టి పిల్లలతో ఆ పల్లెటూళ్లో ఆ మనోహర వాతావరణంలో సుఖంగా,హాయిగా కాలక్షేపం చేస్తున్నారు. పాడి ఉన్నది. పంట ఉన్నది ఆనంద మున్నది.

“కష్టించి పని చేసేవాడికి ఎప్పుడూ అన్యాయం జరుగదు” అని నమ్మే రామం రకరకాలైన పంటలు వేసేవాడు. ప్రత్తి పంటలో ధర వస్తే అంతా ప్రత్తే వేసేవాడు. దాంతో కొంత నిరుత్సాహం వచ్చేది. మిరపవేస్తే ధరవస్తే- మిరపే వేసేవాడు అంతా. దాంతో మిరప ధర తగ్గి, ప్రత్తి ధర హెచ్చేది. దాంతో రైతులకు నిరాశా నిస్పృహలు అంటుతుండేవి. దీనికి రామం ఓ ఉపాయం కనిపెట్టాడు. అందరూ వేసేది తను వేయడు. ఆ కారణంగా అత నెప్పుడూ నష్టపోలేదు.

వ్యవసాయంలో నష్టం ఎప్పుడూ రాదని నమ్ముతాడు ఆధునిక వ్యవసాయదారుడు రామం.

* * *

రామం పొలంనుంచి ఇంటికి వచ్చాడు. రవికి మాటలు నేర్పుతూంది శాంతి. మీనా వంటింట్లో వున్నది. తండ్రి వసారాలో వాలు కుర్చీలో పడుకొని వున్నారు. తల్లి పూజా మందిరంలో వున్నది.

మీనా దగ్గరకు పోయి “మీనా డియర్” అని పిల్చాడు.

మీనా నవ్వి. కళ్ళతో “ఏమిటన్నట్లు” చూసింది.

“నేను అప్పుడప్పుడు చెప్తుంటానే - నా ఫ్రెండ్సని - బాగా ఆస్తిపరులని. వాళ్ళకు పల్లెలు చూడాలని ఉందట. అందుకని నేను గుర్తుకొచ్చాను. షడన్‌గా రేపు




“దీపసుందరితోటి సాపత్యమా నాకు
దీప సుకుమారి దరిదాపు చనగలనా.”

—చిత్రం : పవని కిరణ్, తెనాలి

బయలుదేరి వస్తున్నారట....” అన్నాడు. అని. “అదీ కాక వాళ్ళు ఇక్కడేదో ఫ్యాక్టరీ పెట్టాలని చూస్తున్నారట.. సైట్ కోసం వస్తారట.” అని చెప్పాడు.

“ఎవరూ- రాజశేఖరం, శంకర్రావు. చిరంజీవి, రమేష్ చౌదరి.... వాళ్ళేనా” అంది మీనా వాళ్ళ పేర్లు గుర్తు తెచ్చుకొంటూ.

“అవును. రేపు సాయంత్రానికి వచ్చేస్తారు. వాళ్ళకు అన్ని ఏర్పాట్లూ చూడాలి.

ఎలా చూస్తారో దేవిగారు....” అన్నాడు.

“దేవుడుగారు చూస్తూ కూర్చోండి. దేవిగారు చేసి చూపిస్తుంది. ఆ, అన్నట్లు మీకోసం మున్సబుగారు ఎందుకో కబురెట్టారండీ” అంది.

“కోపరేటివ్ స్టోర్సు గురించి మాట్లాడటానికి కాబోలు. మరి నేను అలా వెళ్ళి వస్తాను. వచ్చేవాళ్ళు మాంసాహారులు మాంసం వండాల్సి...” అని అన్నాడు.

“మహా! మీరు కానట్లు!”

రామం మాంసాహారే. కానీ మీనా మాంసం తినదు. వాళ్ళింట్లో అందరూ తిన్నా మీనా తినదు. మొదట్లోనే చెప్పేసింది మీనా. దాంతో రామం మానివేశాడు. ఎప్పుడైనా స్నేహితులూ, చుట్టాలూ పంపిస్తే తింటాడు.

“నేనా! నన్ను మార్చేస్తివి” అన్నాడు.

మీనా నవ్వి “సరే....సరే....మీరు వెళ్ళి రండి. భోజనాలు రెడీ అయ్యాయి. మామగారు మీ కోసం ఎదురు చూస్తున్నారు” అంది.

“అరగంటలో వస్తాను” అనేసి వెళ్ళిపోయాడు.

మీనా ముసిముసి నవ్వులు నవ్వుకొంది.

* * *

“మీనా వాళ్ళు మాంసాహారం తింటారు కాబట్టీ, నీవు వండవు కాబట్టీ నాయుడికి చెప్పాను. వాడు అన్నీ వండించి పంపిస్తానన్నాడు.”

“శంకరయ్యను పంపి పొట్లకాయలు, దోసకాయలు, బీరకాయలు కోసుకు రమ్మన్నా. దొడ్లో గుమ్మడికాయను కూడా కోయించు. పిండివంటలు ఇక రాణీగార్కి చెప్పాల్నా” అని ఏకధాటిగా చెప్తున్నాడు రామం.

“చాల్లెండి! అన్నీ చెప్పి, చెప్పాల్నా అంటారు” అంది మీనా,

“మీనా. నువ్వు ఇద్దరు బిడ్డల తల్లివైనా నాకెంత ముద్దు వస్తున్నావో తెలుసా?” అన్నాడు.

“చాల్లెండి. మొదటి రాత్రి మీ దగ్గరకు పాలగ్లాసుతో నడిచివచ్చిన మీనా గుర్తుకొచ్చిందా” అని అడిగింది హాస్యంగా,


“అప్పుడేమో! కానీ.... ఇప్పుడు అట్లకాడతో ఎదురుగా నుంచున్న మీనా గుర్తుకొస్తున్నది....”అంటూ దగ్గరకు జరిగాడు.

“చాల్లెండి. వంటింట్లో సరసం. మీ గారాల కూచి “శాంతి” చూసిందంటె.... వాళ్ళ తాతకు చెప్పందే ఊరుకోదు....” అంది మీనా....

## క్రాస్ క్వెశ్చన్

క్రాస్ క్వెశ్చన్ వేస్తే
కాన్వెం టబ్బాయిని కస్సు మంటాం
క్రాస్ క్వెశ్చన్ వేస్తే
గుమాస్తామీద గుణుపు పెడతాం
క్రాస్ క్వెశ్చన్ వేస్తే
కట్టుకున్నదాన్ని తెగ తిడతాం
అందుకే కాబోలు....
క్రాస్ క్వెశ్చన్ వేసిన క్రీస్తును
క్రాసుకే బలిచేశాం....

—కె. వి. కిషన్‌రావు



“ఏమని చెప్తుందేమిటీ?”

“అమ్మా, నాన్నా వంటింట్లో పోట్లాడుకుంటున్నారని....”

ఇద్దరూ ఫక్కున నవ్వుకున్నారు.

* * *

కారులో దిగారు నల్గురూ!

రామం ఆహ్వానించాడు. పాలేరు నీళ్ళు అందిచ్చాడు. వాళ్ళు బూట్లతో ఉన్నారు. నో, నో, అన్నారు

వెండి గ్లాసులలో మంచినీళ్ళు అందిచ్చాడు. సిప్‌చేసి తిరిగి ఇచ్చేశారు.

అందరూ వరండాలో పేం కుర్చీల్లో కూర్చున్నారు.

రామం వాళ్ళ రాకకు ఆనందం వ్యక్తపరిచాడు. వాళ్ళు తెలుగు మాట్లాడటం లేదు. అంతా ఇంగ్లీషే!

రామం తండ్రిని పరిచయం చేశాడు. రవి, శాంతిలను తన కొడుకు, కూతుళ్లుగా చెప్పుకొన్నాడు.

వాళ్ళు యా....యా....అన్నారు. స్వీట్ స్వీట్ అన్నారు ఫార్మాలిటీ కోసం.

పాలేరు లోపలనుండి “టీ” తీసుకు వచ్చాడు. ఓ సాసర్లో బిస్కెట్లు తెచ్చాడు. అంతా బిస్కెట్లుతిని టీ త్రాగారు.

కాస్సేపు కాలం గడిచింది.

పాలేరు “స్నానాలకు నీళ్ళు తోడాను. రండి బాబయ్యా....” అని వాళ్ళను ఆహ్వానించాడు.

వాళ్ళకు ఏర్పాటు చేసిన గదిలోకి తీసుకుపోయాడు రామం. వాళ్ళను ఆ గదిలో నాల్గు మంచాలూ. వాటి మీద పరుపులు, దిండ్లు - తెల్లటి దుప్పట్లు. అగరు వత్తుల ధూపం. చక్కటి ప్రశాంతమైన గాలీ వస్తూ హాయిగా వున్నదా గదిలో.

రామం వాళ్ళ బేగ్సు అన్నీ తెప్పించి లోపలపెట్టించి “స్నానాలు చేయండి. భోజనాలు చేసి మాట్లాడుకొందాం-” అనేసి భోజనాల ఏర్పాట్లకు లోపలకు పోయాడు-

వంటింట్లో మీనా హడావుడి పడ్తూంది.

రామం వెళ్ళి “సాయం చేయనా?” అని అడిగాడు.

అంటూనే మీనాకు సహాయం చేశాడు. డైనింగ్ టేబిల్ మీదకు ఆహార పదార్థాలన్నీ చేర్చాడు. గ్లాసులు పెటాడు. మంచి నీళ్ళుపోశాడు. జగ్ మధ్యలో పెట్టాడు. పిండివంటలు అవీ ఇవీ అన్నీ చక్కగా అమర్చాడు. ప్లేట్లు పెట్టాడు. నేప్‌కిన్ గుడలు కుర్చీలమీద వేశాడు.

మీనా “థ్యాంక్సు!” అన్నది భర్త సహాయానికి.

"నీకు నీవు ధ్యాంక్సు చెప్పుకోవట మేమిటీ?" అన్నాడు నవ్వి.

"అంటే!"

"నువ్వూ, నేనూ వేరా?" అన్నాడు.

మీనా హృదయం గంతులు వేసింది. అమాంతం భర్తను కౌగలించుకొని ముద్దు పెట్టుకోవాలనిపించింది. కానీ అది సమయం కాదు.

"రాత్రికి మీ పని పడ్తా!" అంది వెక్కిరిస్తూ.

"చిత్తం దేవి - ఆజ్ఞ!" అంటూ చేతులు కట్టుకొని నిలబడ్డాడు.

అంతలో పాలేరు వచ్చి "అయ్యా! వాళ్ళు భోజనాలకు సిద్ధంగా వున్నారు. పిలవమంటారా?" అని ప్రశ్నించాడు.

"నేను పిలుస్తా పద" అనేసి రామమే బయలుదేరాడు.

"భోజనాలు రెడీ! భోజనాలు చేసి మాట్లాడుకుందాం" అన్నాడు వాళ్ళ గదికి చేరి.

అంతా ఓ యస్. అన్నారు.

అందరూ భోజనాల టేబుల్ దగ్గరకు వెళ్ళారు. పాలేరు దూరంగా నుంచున్నాడు- వాళ్ళకు ఏమయినా కావాల్సివుంటుందేమోనని.

పల్లెటూరయినా అన్నీ అమర్చుకొన్నాడు రామం.

రామమే అన్ని పేట్లల్లోకి అన్నం. ప్రక్కనున్న చిన్న చిన్న పేట్లల్లోకి కూరలు. అవీ ఇవీ వడ్డించి. చపాతీలు మరో ప్లేటులో ప్రత్యేకంగా పెట్టాడు. ఆ ఇంట్లో ఆచారం - అన్నీ డైనింగ్ టేబిల్‌మీద ఉంటాయి. ఎవరికి వారుఎంత కావలిసివస్తే అంత వడ్డించుకు తినటమే. అంతేకానీ ఊరికే వడ్డించి- వాళ్ళను మొహమాట పెట్టేసి-వారు వదిలేస్తే బాధపడి. పారేసి ప్రయోజనముండదు. అందుకని ఈ సిస్టమ్ అమలులోకి తెచ్చింది మీనా.

"మీనా!" అని పిలిచాడు.

మీనా తెర చాటున ఉండి "ఊ...." అంది.


"ఇటురా-" అన్నాడు.

మీనా సిగ్గుపడింది. మీనాకు క్రొత్త మనుష్యులంటే బిడియం. అందుకే వడ్డించటానికి కూడా రాలేదు. రామమే వడ్డిస్తానన్నాడు.

భర్త పిలుస్తున్నాడు కాబట్టే వచ్చింది.

అందర్నీ పరిచయం చేశాడు. నమస్కారాలుచేసి వెళ్ళిపోయింది. తల్లినీ పిలిచి పరిచయం చేశాడు. ఆమె దీవించి వెళ్ళిపోయింది.

ఐదుగురూ-కబుర్లతో-భోజనం చేశారు.




పాలేరు నీరు పోస్తుండగా చేతులు కడుక్కొన్నారు. టవల్స్ ఇచ్చాడు. తుడుచుకొన్నారు.

ఇంతలో మీనా తాంబూలం రెడీచేసి పంపించింది. తలో తాంబూలం వేసుకొన్నారు.

రామం ఆ రూంలో కూర్చుని, కాసేపు ఇష్టాగోష్టి వాళ్ళతో మాట్లాడాడు. వాటి సారమేమంటే? ఇక్కడ ఏదయినా ఫ్యాక్టరీ పెట్టాలని వాళ్ళ ఉద్దేశ్యమట. జిన్నింగ్ మిల్లో. సాల్వెంటు ఎక్స్‌ట్రాక్షన్ ప్లాంటో పెట్టాలని ఉందట. అందుకే స్థలం కోసం చూస్తున్నారు.

రామం కూడా స్థలం విషయంలో సహాయం చేస్తానన్నాడు. తనకు తోచిన. కన్పడుతున్న స్థలాల గురించీ చెప్పాడు. వాళ్ళు ఉదయం చూద్దామన్నారు.

రామం గుడ్‌నైట్ చెప్పి వెళ్ళిపోయాడు. నల్గురు మిత్రులూ పడుకున్నారు. రామం సంసారం వాళ్ళని చకితుల్ని చేసింది.

రామం ఇంత ఆనందంగా బ్రతుకుతున్నాడని వాళ్ళు ఊహించనైనా ఊహించలేదు. పల్లెటూళ్ళలో బ్రతుకులూ బ్రతుకులే! అని వాళ్ళ అభిప్రాయం.

అందరూ నిద్రలకు వుపక్రమించారు. కానీ వాళ్ళకు నిద్ర పట్టటంలేదు. ఆడ స్పర్శ లేందే ఎవ్వరికీ నిద్రరాదు. అది వారి అలవాటు.

ఆ పల్లెటూళ్ళో! వాళ్ళకు ఆడ స్పర్శ ఎక్కడ దొరుకుతుంది.

అందరూ ముందు పెళ్ళాల్ని గుర్తుకు తెచ్చుకొన్నారు. కానీ వుత్సాహం రాలేదు. తిరిగి ప్రియురాళ్ళను గుర్తుకు తెచ్చుకొన్నారు. కొంతమందికి ప్రియురాండ్రే గుర్తుకు రావటంలేదు.

అయినా ఆ తప్పు వాళ్ళది కాదు. సంఖ్య ఎక్కువైన ప్రియురాండ్రది.

ఈ మధ్య మూన్ పార్టీలమీద వాళ్ళకి "బోర్" కొట్టింది. అందుకే పల్లెటూళ్ళ మధ్య పడాలని చూస్తున్నారు. తమ "నాగరికత"ను పల్లెటూళ్ళకు కూడా వ్యాపింపజేయాలని వాళ్ళ ప్రధానోద్దేశ్యం!

పెద్దవారు తలచుకోవాలేగానీ. చంద్ర మండలంలో తమ జెండా పాతిరారూ!

త్వరలోనే నల్గురూకలసి- జిన్నింగ్ మిల్లో, కాటన్ సాల్వెంట్ ప్లాంటో పెట్టాలని వాళ్ళ కోరిక.

నిద్రలేదు! ఆడ స్పర్శలేదు- కడుపులో మందులేదు. ఇంకెలా గడిచేది అలా పైకప్పుకేసి చూస్తూ పడుకొన్నారు. అదే "నరకం" అనుకున్నారు.

* * *

మన్నాడు రామం కాఫీ, ఫలహారాలు అయినతర్వాత-ఊళ్ళోకి వాళ్ళని తీసుకుపోయాడు. వూరి పెద్దల్ని పరిచయం చేశాడు. వాళ్ళు చేయబోయే కార్యక్రమం గురించీ తెలియజెప్పాడు. కొంత మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు దొరుకుతాయనీ, మనం "మార్కెటింగ్"కు వేరే చోటకుపోనవసరంలేదనీ తెలియజెప్పాడు.

ఊళ్లో వాళ్ళు ఉత్సాహం చూపారు. తగిన స్థలం కోసం ప్రయత్నిస్తామనీ చెప్పారు.

రామం కొన్ని స్థలాలు ఊరి అవతలవి చూపించాడు. వాటి ధరలు చెప్పారు. ఆ స్థలమైతే బావుంటుందని ఒక స్థలాన్ని రికమెండ్ చేశాడు.

వాళ్ళు విన్నారు. వాళ్ళ నిర్ణయాలు వేరు. అంతా చూసుకొన్నారు. ఇంటికి వచ్చారు.

దీనిని గురించి ఆలోచించి రామానికి లెటరు వ్రాస్తామన్నారు. రామం సంతృప్తి పడ్డాడు. భోజనాలయ్యాయి. కాసేపు రెస్టు తీసుకోమన్నాడు రామం.

కాటు - ఇక్కడ దగ్గర్లో "టవున్"కు పోతాం. అని నేను టౌనుకు బయలుదేరారు. రామాన్ని రమ్మంటే "ఎక్స్‌క్యూజ్" కోరాడు. సర్దాగా టౌన్ చూసేసి పెందరాళే వచ్చేయమని కోరాడు. వాళ్ళకోసం వేచి వుంటానన్నాడు.

వాళ్ళు "వీలుంటే వస్తాం! లేదా కొంత ఆలస్యం పట్టుంది. మీరు మాకోసం ఎదురు చూడవద్దు. మేం మరి కొంతమంది వ్యక్తుల్ని కలుసుకోవాలి" అనేసి వెళ్ళిపోయారు.

రామం పొలం వెళ్ళాడు.

## 13

కార్లో!

"రామం లక్కీ ఫెలో! మంచి పెళ్ళాం దొరికింది" అన్నాడు శంకర.

"వాడు ఎప్పుడూ లక్కీగాడే! ఎ. జి. బి.ఎస్.సి ఫస్టున ప్యాసయ్యాడు. అందమైన పెళ్ళాం. ముచ్చటైన పిల్లలు.

"అది కరక్ట్! కానీ. రాత్రంతా చుక్క లేకపోయేసరికి ప్రాణం పోయిందనుకో."

"అవును. మరి ఇప్పుడేం చేద్దాం?"

"ఏం చేసేదేముంది. ముందు షాపుకు పోవటం, బాటిల్స్ కొనటం, లాడ్జిలో దిగటం, బుడ్లీలు పట్టించటం.

"యా—"

"రాత్రే రామానికి చెప్తామనుకొన్నాను చుక్క కావాలని"

"కానీ, రామం సిన్సియర్. వాడు. చుక్క కాదుకదా, మంచినీళ్ళుగూడా ఇవ్వడు. అందుకనే ఆడగలేదు. మరీ కావాలంటే పాలేరుచేత తెప్పించేవాడనుకో! కానీ, పరువుండదని మానుకొన్నాను."

"కరక్ట్! నేను పిల్లను సప్లై చేయమన్దా మనుకొని. గూబ పగలగొడ్తాడనుకొని వూరుకొన్నాను. అయినా, పల్లె సరుకు బావుంటుంది."

"ఇక్కడ వుండి. ఈ ఆనందమూ అనుభవించాలనేకదా మన ప్లాను .... ఫ్యాక్టరీ కేవలం నెపమేకదా."

"ఇక్కడ ప్రత్తికన్నా ఈచుట్టుప్రక్క రకరకాల ఫలాలు కూడా దొరుకుతాయి. ధాన్ని గురించి కూడా ఆలోచిద్దాం...."

"ఏది ఏమైనా మనకు నగరాలల్లో బోర్ కొట్టేసింది. పల్లెల్ని బాగుచేద్దాం!"

"రైటో రైటు!"

# అరటి తొక్క

ఎందుకూ
పనికిరానని
నన్ను
అవతల పారేస్తారా?
ఏది ఒకసారి
నాపై
కాలుమోపి చూడండి
ఎవరు పనికిరారో....?

— ఎం. అరుణ్‌కుమార్

"ఇక్కడ దొరుకుతాయా బుడ్లు"

"దేశమంతా బుడ్లమయమై పోతుంటే.. ఎందుకు దొరకవ్.. పోనీయ్"

"రైటో...."

"త్వరగా పోనియ్!"

"యా...."



"త్వరగా తోలుతున్నాడు కారును-టౌను వచ్చింది. చాలా బ్రాందీషాపులు స్వాగతాలు, సుస్వాగతాలు చెప్తున్నాయి. వో పెద్ద షాపులోకి నడిచి తమకు కావలసిన బాటిల్స్ కారులో వేసుకొని ఆ షాపువాడితో మంచి లాడ్జి తెలుసుకొని అక్కడకు కారును పోనిచ్చాడు.

డబల్‌రూం తీసుకొని, బాయ్‌చేత షోడాలూ, గ్లాసులూ తెప్పించారు. ఇక త్రాగటం మొదలెట్టారు. త్వరగా నట్స్, చిప్స్, మసాలా, మిరపకాయ బజ్జీలు తెచ్చిపెట్టాడు బాయ్!

తింటున్నారు! త్రాగుతున్నారు.

నిషా ఎక్కుతూంది. టైము గడిచిపోతూంది. ఏవేవో మాటలు- ఏవేవో జోకులు. అమ్మాయిల కబుర్లు, కంపెనీ కబుర్లు, ఆఫీసు కబుర్లు, దేశం కబుర్లు, పర్సనల్ అసిస్టెంట్సు కబుర్లు.... వాడి పెళ్లాం కబుర్లు, వీడి పెళ్ళాం కబుర్లు.... బూతులు, బూతులు- సభ్యత లేదు.... సంస్కారంలేదు పైకి మటుకు సభ్యతగల ఆకారాలు!

నిషా!

నిషారాణి అక్కడ వున్నది జోగుతూ!

ఉషా(రు)రాణి అక్కడ వున్నది హుషారెక్కిస్తూ!

త్రాగుతున్నారు, తింటున్నారు, కబుర్లు చెప్పుకొంటున్నారు, నవ్వుకొంటున్నారు. సీసాలు ఖాళీ అవుతున్నాయి. బాయ్‌చేత మరికొన్ని సీసాలూ, షోడాలు తెప్పించుకొంటున్నారు. టైం తెలియటంలేదు. కాలం గుర్రాన్నిమించి పరిగెడుతూంది కొత్త జంతువులా.

అప్పటికి వాళ్ళకి ఆడవాసన కావలసి వచ్చింది. అది లేందే వుండలేనట్లు పిలయ్యారు.

గుస గుసలు.

బాయ్‌ని పిలిచాడు.

"ఇక్కడ సప్లై వుందా?"

"ఏమిటి సార్!"

"అమ్మాయిలు"

"లేరు సార్! ఈ లాడ్జి అటువంటిది కాదు సార్!"

"మరి...."

"అయినా, ఇప్పుడే లాడ్జికీ అమ్మాయిలు రా సార్!"

"ఏం!"


"ఇప్పుడు రైడింగ్ జరుగుతున్నది సార్. క్రొత్తగా వో ఎస్.పి వచ్చాడుసార్, అందరికీ అతనంటే హడల్ సార్...."

"ఎవడు వాడు...."

"పాండె సార్...."

"వాడో ముండ, తీసుకురావోయ్ ఇదిగో. ఇది ఉంచుకో.... అంటూ ఇరవై రూపాయల ఎర్ర కాగితం విసిరికొట్టారు.

"లేదు సార్! చాలా స్ట్రిక్టు సార్ ఈ లాడ్జి. మీరు ఇంకో లాడ్జికి పొండి సార్,




అక్కడ వాళ్ళు సప్లై చేస్తారు సార్!" అన్నాడు ఇరవై ఏసుకుంటూ.

"ఏ లాడ్జి?"

"మహాత్మాగాంధీ లేదా వెంకటేశ్వర స్వామి లాడ్జిగాని సార్...."

"ఓ-పదండి పోదాం!"

అంతా బయలు దేరారు. తూలుతూనే డ్రైవింగ్ చేస్తున్నాడు శంకు. గాంధీలాడ్జి వచ్చింది. అక్కడ రూంలు ఖాళీలేవు.

తిరిగి వెంకటేశ్వరస్వామి లాడ్జికి పోనిచ్చాడు వీళ్ళను ఆహ్వానించాడుబాయ్. ప్రొ ప్రైటర్ లేడు. "రూంలు ఖాళీగా వున్నాయా?" అడిగాడు శంకు.

"ఉన్నాయ్ సార్!"

"అమ్మాయి లున్నారా?" ముసుగులో గుద్దులాట ఎందుకని అడిగేశాడు చౌదరి.

"లేరు సార్."

వాడు వీళ్ళు ఎవరో సి. ఐ. డి. అని భయపడ్డాడు. తీరా వాడ్ని నమ్మించే సరికి వీళ్ళకు ప్రాణం పోయింది.

కానీ వాడు "ఇప్పుడెవరూ దొరకరు సార్.... పదయ్యింది. రైడింగ్ జరుగుతుంది సార్!" అని అన్నాడు.

ఉస్సూరుమన్నారు కాముకులు.

"ప్లీజ్!" వాడ్ని ప్రాధేయపడ్డారు.

వాడు మెత్తబడి "ఎంత మంది సార్!" అన్నాడు.

"నల్గురు...."

"నల్గురే-రారు సార్."

"నలుగురిని పట్టుకురావోయ్!"

"నల్గురే.... వొక్కతి దొరకడమే కష్టం సార్!"

"అందు వొక దాన్ని తీసుకు రావోయ్!" అన్నారు.

"వొక్కేవొక అమ్మాయి ఉంది సార్. దాన్ని పోయి అడిగి వస్తా సార్!" అని అన్నాడు వాడు. దానికి పది రూపాయలు ఇచ్చారు వాడికి.

వాడు అర గంటకు వచ్చాడు. "క్షమించండి సార్! ఆ అమ్మాయి రానంది. మొగుడు ఇంట్లో వున్నాట సార్ - మరి ఇంకెవరూ దొరకరు సార్"అని చెప్పాడు.

"మరెట్లా?"

"ఇప్పుడు టైం పదకొండు అయింది సార్. మరింక ఎవరూ రార్సార్?"

"మరింకేలాగ్జిలోనూ."

"దొరకరు సార్! ఇది టైం కాదు సార్!"

"మరి మా గతి."

"నన్నేం చేయమంటార్ సార్!"

"ప్లీజ్! ఎక్కడయినాచూడు....ప్లీజ్!"

"క్షమించండి సార్. ఇయ్యాల్టికి మరింక దొరకరు సార్!"

"మరెలాగ?"

"సెకండుషో సినిమా వదిలిపెట్టేసరికి అక్కడుండండి సార్. ఎవరయినా దొరకొచ్చు సార్!"

"ఎంత ఖర్మ పట్టిందీ?"

వాళ్ళు దిగజారుతున్నారు.

"ప్రోతల్ హౌసెస్ ఉన్నాయా?"

"అవన్నీ పాండెగారు తీసేయించేశారు సార్! ఆయన చాలా స్ట్రిక్టుమనిషి సార్!"

"ఎవడీ పాండె. మన సుఖాలకు అడ్డు తగులుతున్నాడు."

"సరే. వొక పని చెయ్యి. నువ్వే సెకండ్ షో సినిమా వదిలే సమయానికి వెళ్ళి—ఎవరినయినా తీసుకురా. నీకు పొంద—దానికి రెండొందలు"

ఆ బాయ్‌కి ఆశ పుట్టింది. "ఉండండి సార్. ఎలాగైనా ట్రైచేసి తీసుకు వస్తాను" అనేసి బయలుదేరాడు.

"ఇదిగో! అంతలో మాకు కాలక్షేపానికి బుడ్లు పట్టుకురా!" అని తిరిగి బుడ్లు. సోడాలు తెప్పించుకుని త్రాగసాగారు.

టైము గడిచిపోతూంది. ఇడియట్ బాయ్ ఇంకా రావటంలేదు. వాళ్ళలోతపన. ఆడదంటె ఇష్టం. క్రేజీ! వాళ్ళు ఉమన్ హంటర్స్! బాయ్‌కోసం నిరీక్షణ. నిరీక్షణ.

* * *

ఒకటిన్నరకివచ్చాడు బాయ్ రొప్పుతూ. "క్షమించండి సార్! బాడ్‌లక్ సార్ ఎవ్వరూ దొరకలేదు సార్. వొకతిని కదిలిస్తే చెంప దెబ్బ కొట్టింది సార్. అంతలో పోలీసు వస్తుంటే.... పారిపోయి వచ్చాను సార్!" అన్నాడు.

వాళ్ళు జీవితంలో ఇంత నిస్పృహ చెందలేదు. ఇది వాళ్ళకు నరకం. నరాల బాధ - ఈ నరక బాధతో వాళ్ళు ఆగలేక

## కాపలా

హోటల్ గేటుముందు
చిల్లరను మోస్తున్న
చినిగిన గుడ్డ
చెమటచారలు గీచిన
పాలిపోయిన ముఖం
దానికి కాపల

— బోయ జంగయ్య

# లియొపోల్డ్ స్టాఫ్

(లియొపోల్డ్ స్టాఫ్ (1878 - 1957) పోలిష్ కవి. మొదటి ప్రపంచయుద్ధం ముందు పోలిష్ కవిత్వాన్ని విప్లవీకరించిన "యువ పోలండ్" ఉద్యమానికి ఇతడు అగ్రగామి. తన తరువాతి తరాల కవులతో సన్నిహితంగా ఉంటూ వాళ్ళకి నేర్పుతూ తను నేర్చుకుంటూ చాలా మారుతూ వచ్చాడు. ముసలివాడయేకొద్దీ బాగా పదును కవిత్వం రాశాడు. 1945 తరవాత వచ్చిన కుర్రతరం సహవాసంవల్లనే ఇతడు ఆకృతి (form)లో ఉజ్జ్వలమైన సరళతని సాధించగలిగాడు.

బాగా విపులంగా చదువుకున్నాడు. అనేక భాషల్నించి అనువాదాలు చేశాడు. ఈ విద్యా వైస్తీర్ణ్యం ఫలితమే ఇతని మానవతావాదం.)

## పునాదులు

ఇసకమీద కట్టాను,
కూలిపోయింది.
రాతిమీద కట్టాను,
కూలిపోయింది.
ఈసారి, చిమ్నీలోంచి వచ్చే
పొగతో కట్టటం ప్రారంభిస్తాను.

## మూడూళ్ళు

మూడు చిన్న ఊళ్లు
ఎంత చిన్నవంటే
మూడూ కలిసి ఒకదాన్లో
ఇముడ్తాయి.
అవి మ్యాపులో కనిపించవు
యుద్ధంలో నేలమట్టమైపోయాయి
ఎందుకంటే,
వాటిల్లో మనుషులు నివసించే
వాళ్ళు—
కష్టపడి పనిచేసే వాళ్ళూ
నెమ్మదస్తులూ.
నిద్రమొహం సోదరుల్లారా!
మీలో ఎవడూ
ఆ ఊళ్ళకోసం వెతకడేం?
ప్రశ్న లడగనివాడు
ఎంత దరిద్రుడై ఉండాలి.

—(తెలుగుసేత) ఇస్మాయిల్

పోయారు. ఇప్పుడేం చేయాలో వాళ్ళకు అర్థం కాలేదు.

"ఇక దొరకరా !" అన్నారు.

"దొరకరు సార్! టైమ్ ఐపోయింది సార్. మీరు సాయంత్రం చెప్పి వుంటే రెడీ చేసి వుంచేవాణ్ణి సార్!" అన్నాడు వాడు. అదేదో వస్తువైనట్లు.

ఇక అక్కడ వుండలేకపోయారు. కారు తీసుకొన్నారు బయలుదేరారు. మత్తులో వాళ్ళు ఎక్కడికి పోతున్నారో- ఏం చేస్తున్నారో తెలియటంలేదు. కాస్సేపు సెంటర్లో కారాపారు. రోడ్లు ఖాళీగా వున్నాయి. అప్పు డప్పుడు రిక్షాలు పోతున్నాయి. అందులో జంటలున్నాయి. ఆశగా, ఆత్రుతగా, ఆబోతుగా చూస్తున్నారు. ఏ ఆడది కనబడ్డా నమిలి మింగేసేట్టు చూస్తున్నారు. వాళ్ళకి ఏ ఆడదీ ఒంటరిగా కన్పడలేదు. ఓవేళ కన్పడితే ఇంతోసి మగోళ్ళు దొరికారని గబుక్కున వచ్చి కారెక్కుతుందని వారి ఆశేమో:

వాళ్ళల్లో కసి పెరిగింది, అనుభవించాలనే ఆకాంక్ష పెరిగింది. కారు నడుపుతున్నారు. ఊరంతా తిరిగారు. లాభంలేకపోయింది అప్పుడు వాళ్ళకో ఆశాకిరణం:

కాని ఆ ఊరి బయట సత్రం మీదుగా పోతుంటే - టర్నింగ్ తిరుగుతుంటే ... ఆ కాని వెలుగు సత్రం అరుగుమీద పడినట్లుండగా అక్కడి గుడ్డి వెలుతురులో గోల్డుస్పాటు రంగుచీర కన్పడింది.

అంతే!

వాళ్ళల్లో ఆత్రుత: తాగిన మైకం - ఏం చేస్తున్నారో తెలియని పరిస్థితి....దానికి తోడు ఊహాలోకపు మాత్రల ప్రభావం! హిప్పీఫ్రెండ్స్ వలన వాటికి అలవాటు పడ్డారు. క్షణంలో నల్గురూ అక్కడకు చేరారు.

ఆ సత్రంలో అంతా....ఎవ్వరూ లేరు.

గోల్డుస్పాటు చీర వో మూలపడుకొని వున్నది. మరోమూల ఎవరో గోనెపట్టా కప్పుకొనివున్నది. మరెవ్వరూ లేరు దగ్గరకుపోయి చూశాడు వొకడు ఆడదే.

అంతే!

సృష్టికార్యం జరిపివచ్చాడు.

ఏదో కొండ దింపినట్లు ఫీలయ్యాడు.

మరొకడు....మరొకడు....మరొకడు..

ఆ మూలనున్న గోల్డుస్పాటు చీరతో శృంగారం జరిపారు.

హాయిగా ఫీలయ్యారు.

హాయిగా ఉన్నారు.

అప్పుడు చూశారు....ఆ గోలుస్పాటు-చిరిగిన-పీలికల-చీరను:

ఎవరైతేనేం! కోరిక తీరింది.

అందుకే హాయిగా ఊపిరి పీలుస్తూ బయలుదేరారు.



అంతలో పిలుపు!

"అయ్యా! తలో రూపాయ దబ్బులిచ్చి పొండయ్యా!" అని ఆ గొంతు ఆ గోష్టు స్పాట్ చీకగల ఆడదానిది.

పాపం! ఇద్దామని లైటర్ వెలిగించారు వారు.

అంతే! కళ్ళు తిరిగాయి. వళ్ళు గగుర్పొడిచింది! వాళ్ళ గుండెలు లక్షపెట్లుగా కొట్టుకొంటున్నాయి - శరీరంలో వేడి.... వేడి పెరిగిపోసాగింది. మత్తు వదిలిపోయింది - శరీరంలో కణకణం మండిపోసాగింది - భయంతో గగుర్పుతో, అసహ్యంతో. తమ మీద తమకే....

ఆమె ఎవరు?

పో కుష్ఠు స్త్రీ!!!

రెండు హస్తాల వేళ్ళు లేని అసహ్యమైన మొఖంతో రొమ్ముతో దుర్గంధంతో..

వాళ్ళకు ప్రపంచం కనబడటంలేదు. అంతా శూన్యం! కళ్ళు తిరుగుతున్నాయ్. గుండెలు అలసిపోతున్నాయ్- కణతల నిగల రక్తం ఆవిర్లు ఎక్కుతూంది. తమ మీద తమకే.... కోపం అసహ్యం - భయం



"అందాల భామ అలంకరింపగవచ్చె...."

చిత్రం : టి. యల్. యన్. స్వామి, హైదరాబాదు

భీతి దిగులు - పరిగెత్తారు.... కాపు తీసుకొన్నారు. కారు పో ంది....పోతూంది.

తమ చేతులు, మొఖం రుద్దు కొంటున్నారు. ఉమ్ములు ఖాండ్రించి ఊస్తున్నారు- నాలికలు కొరుక్కొంటున్నారు. నాలికలు పీక్కొంటున్నారు. చేతులు గోక్కొంటున్నారు. కారు పోతూంది. పోతూంది. ఎటు పోతూందో తెలియదు. పోతూంది పోతూంది....పోతూ పోతూ.

ఆ గగుర్పొడిచిన హృదయాల్లో ఏమి వున్నదో తెలియదు. వాళ్ళు ఏమి ఆలోచిస్తున్నారో తెలియదు. ఏమిటో నిరామయం, నిశ్శబ్దం ఆ సమయంలో.


పెద్ద ధ్వని!


రోడ్డుప్రక్క పెద్ద కాల్వలోకి కారు దూసుకుపోయింది.

## 14

ఆకాశాన చంద్రుడు నిర్మలంగా నవ్వుతున్నాడు, అంతవరకు మబ్బుల్లో దాక్కొని దాక్కొని బయటకువచ్చి.రామచంద్రపక్కలో

దీపావళి శుభాకాంక్షలతో






మీనా పడుకొని ఉంది. అతని ఛాతీమీద వెంట్రుకలతో ఆడుకొంటూ—

"ఇంక ఇవ్వేళ్టికి ఈ 'ఫ్రెండ్సు రానట్లే!' అంది.

పదింటిదాకా చూశారు. హాయిగా భోంచేసి రాణీగార్ని ప్రక్కలో పడుకోబెట్టుకొన్నది....

"ఊ....మరి వాళ్ళు ఇక్కడ ఫ్యాక్టరీ పెడతారా?" అంది గోముగా.

"ఏమో! వాళ్ళ మనస్సులు నాకు సరిగ్గా అర్థంకావు. ఎప్పుడో చిన్నప్పుడు బాగా ఫ్రెండ్సు. వచ్చారు కదా - అని ఆతిధ్య మిచ్చాం!" అన్నాడు.

"ఇక్కడ ఫ్యాక్టరీ పెడితే బాగుంటుంది కదండీ. మన వూళ్లో చాలామందికి ఉద్యోగాలు దొరుకుతాయి" అంది.

"అదంతా వాళ్ళు చూసుకొంటారు. మనకెందుకు డార్లింగ్. ఇంతకూ వీళ్లెక్కడికి పోయినట్లు- రెండవస్తూందికదా."

"ఏమో బాబూ! నేను మర్లా పెందలాడే లేవాలి. నాకు నిద్రొస్తూంది" అంది.

"నాకే నిద్దరాందా? నన్ను ఇందాకటి నుంచి నిద్రపోనీయకుండా...."

"అమ్మ! నేనా? .... మీరు కదూ."

"కాదు. నువ్వే...."

"అందుకే మిమ్మల్నీ?" అంటూ గట్టిగా వాటేసుకుపోయింది మీనా.

రామం నవ్వి ఆ కౌగిలి బంధించాడు.

తారలు మెరుస్తున్నాయి.

చంద్రుడు ఆశీర్వదిస్తున్నాడు.

*　　　*　　　*

ప్రొద్దునకూడా రాకపోయేసరికి రామం టౌనుకు బయలుదేరాడు.

మధ్యలోనే వార్త అందింది.

"మీ ఇంటికి కారేసుకొచ్చిన బాబులు రాత్రి బాగా త్రాగివస్తూ కారు కాల్వలోకి నడిపారు. అందరూ అపాయకరమైన స్థితిలో హాస్పటల్లో ఉన్నారు" అని.

రామం బెంబేలెత్తిపోయాడు. హాస్పిటల్‌కు పరిగెత్తాడు. అక్కడపరిస్థితి తీవ్రంగా ఉన్నది. అవసరమైన మనుష్యులకు కబురు పెట్టాడు. అందరికి టెలిగ్రాములిచ్చాడు.

కానీ ఎవ్వరూ రాకముందే!

ఆ రోజు సాయంత్రం- ఆ నల్గురు మిత్రులూ ఈ లోకం నుంచి శాశ్వతంగా సెలవు తీసుకొన్నారు.

రామం-మీనాల విచారానికి అంతులేదు.

"బాధపడతాం తప్ప- చేయగలిగేదేముంది!" రామం తండ్రి వ్యాఖ్య.

"దైవఘటన అలా వున్నది" అన్నది తల్లి.

"అంతగా త్రాగట మెందుకూ? లేకపోతే ఆ బాబులు చచ్చేవారా?" పాలేరు భావన.

కానీ వాళ్ళెందుకు చచ్చారో ఎవరికీ తెలియదు.

వారి గుండె "గగుర్పు" ఎవరికి తెలుసు?

కానీ మరో గగుర్పు?

*　　　*　　　*

కాలం సాగుతూంది. కానీ ఆ మనిషి అక్కడే వున్నది సంవత్సరంబట్టీ. వోవర్ బ్రిడ్జి ఎక్కుతూంటే అక్కడో కుష్టు మనిషి కూర్చొని వున్నది. ఆ మనిషి కటుకొని వున్నది పాత మసి అయిపోయిన రంగు తెలియని గోల్డు స్పాటుచీర. ఆ కుష్ఠుదాని చేతిలో పండంటి పాపాయి వున్నాడు.

ఆ పాపాయి ఆ కుష్టుదాని మొండి చేతుల్లో దుర్గంధ భూయిష్టమైన ఆ పరిసరాలల్లో. ఆ తల్లి వడిలో ఆ కుష్టు పట్టిన శరీరంలోని పాలు త్రాగు:- ఆ వెన్నెల పాపాయి....ఆ మసి గోనె పట్టాపై తల్లి ముందు, ఎండలో పడుకొనే ప్రపంచాన్ని చూస్తున్నాడు.

ఆ దారిన పోయేవారంతా ఆ కుష్టుతల్లినీ, ఆ పండంటి పాపాయినీ చూస్తున్నారు.

ఆ వాతావరణంలో - ఆ పరిసరాలలో.. అంతమంచి పాపాయా....ఎన్నోనోములు నోస్తేగానీ దొరకని పాపాయి....ఆ కుష్టుదాని దగ్గరా? ఆ కుష్టుదానిలో మాతృత్వ ప్రేమ.... ఆనందం.... ఊరికే ఆ పాపాయిని ఎత్తుకొనడం. ముద్దులాడటం-క్రింద పడుకోబెట్టటం....ఈగలు ముసురుతున్నాయి....వాటిని తోలుతున్నది....

"ఆ కుష్టుదానికి ఇంతపండంటిపాపాయి ఎలా పుట్టాడూ? దాని దగ్గరకు ఎవరు పోయారూ? ఎవరికి అంతఅవసరం కలిగింది? ఎవరా మనిషి?"

ఆ బిడ్డకు తండ్రి ఎవరు?

"ఇది ఆ దృశ్యం చూసిన వారికి కల్గిన "గగుర్పు !"

## (సమాప్తం)

"ఇందలి పాత్రలూ- సన్నివేశాలూ- కేవలం కల్పితాలు. ఎవర్నీ-ఎప్పుడూ ఉద్దేశించి వ్రాయబడలేదు- కాని.... ఇలా ఎందుకు జరుగుతూంది...." అని ఆలోచించుకుంటాడు ఈ మనిషి."

—ప్రసాదార్కె